# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

మంగళవారం - 22 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 12


## ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ఎంతో ఉపయోగం



- ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేపడుతున్న 30 ఎకరాల క్షేత్రాన్ని పరిశీలించిన ఆర్‌వైఎస్‌ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,

**కూడేరు , సెప్టెంబర్ 21 మనంన్యూస్ :**
అనంతపురం జిల్లా కుడేరు మండలం కుడేరు గ్రామం పరిధిలో ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేపడుతున్న 30 ఎకరాల క్షేత్రాన్ని ఆర్ వై ఎస్ ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, తదితర అధికారులు

మిగతా 2లో

## ప్రభుత్వ భూమి అమ్మ( పంప )కాల్లో...


- కంటితుడుపు చర్యలతో రెవెన్యూ కాకమ్మ కథలు
- అధికార అండతో యథేచ్ఛగా ప్లాట్లు వేసి రిజిస్ట్రేషన్లు
- మోసపోతున్న స్థానిక ప్రజలు
- రూ.కోట్లు సంపాదిస్తున్న రెవెన్యూ సిబ్బంది, స్థానిక పాలకులు
- చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు,ముఖ్య పాలకులు
- ఇది సర్వే నెంబర్ 213 కక్కలపల్లి పంచాయతీ భూభాగోతం

(కథనం-2)



చేస్తుందే తప్పుడు పని. అందులోనూ మరీ ఏ జిడ్డ ఇది నా అడ్డా అన్నట్లుగా ప్రభుత్వ భూముల అమ్మకాల్లో వాటాల్లో తేడాలతో మొదట ఓ మోస్తారుగా తిట్టుకున్న ఆ పచ్చ నేతలు, ఆఖరికి బాహాబాహీగా ముష్టి గాడవలకు కూడా అవకాశం ఇచ్చారన్న విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే గతంలోనే ఆ భూమి విషయంలో రెవెన్యూ ఉన్నతాధికారి చొరవ చూపి ఆ ప్రభుత్వ భూమిలో వేసిన అనధికారిక ప్లాట్ రాళ్లను తొలగించాడు. అంతవరకు అంతా బాగానే ఉందని అందరూ భావించారు. అయితే ఈ భూమి అమ్మకాల్లో ఓ కిందిస్థాయి వీఆర్ఏ, వీఆర్వో ల పాత్ర ప్రమేయం ఉండడంతో పాపం ఆ ఉన్నతాధికారి కూడా చూసి చూడనట్లు ఉండిపోయాడట. అంతే ఇంకేముంది కానే వాళ్ళు ఉండాలే గాని అమ్మే వాళ్లకు కొదవలేదు అన్నట్లుగా అక్కడి పరిస్థితి తయారైంది.

## తెలుగు తమ్ముళ్ల డిష్యూమ్ డిష్యూమ్!




**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్:**

**రూ, 5కోట్ల విలువైన భూమి హంపట్!**

ఆ భూమిని అదే కక్కలపల్లి పంచాయతీ, కక్కలపల్లి గ్రామ పొలం సర్వేనెంబర్ 213 లోని ఓ లెటర్ లో ఉన్న 1.70 ఎకరాల భూమి, అక్కడ సెంటు విలువ రూ,3 లక్షల పై మాటే ఆ లెక్కన దాదాపు రూ,5 కోట్లు విలువైన ఆ భూమిని పక్కా ప్రణాళికలతో ఓ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ హాంపట్ చేసేందుకు ప్రణాళిక రచించుకున్నాడు. అందుకు స్థానికంగా ఉన్న ఓ ఇద్దరు తెదేపా నేతలు పచ్చ జెండా ఊపారు. అంతే ఇంకేముంది అధికారపు అండ కలిసి రావడంతో వారి భూదం దాకు అడ్డు లేకుండా పోయింది. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ ఈ విషయం కాస్త ముఖ్య నేత వద్ద ఉన్న ఓ తెదేపా నేత ( వైన్ షాప్ నిర్వాహకుడికి ) తెలిసిపోయింది. అంతే ఇంకేముంది ఆయన కూడా ఈ భూమి అమ్మకాలు విక్రయాల్లో తల దూర్చాడు. అయితే మొదట అక్కడ ఉన్న స్థానిక ఆ ఇద్దరు తెదేపా నేతలు అభ్యంతరం తెలిపి మాటలతో పని పెట్టి ఆఖరికి డిష్యూమ్ డిష్యూమ్ అంటూ రెచ్చిపోయే స్థాయికి చేరుకున్నారని, స్థానిక వ్యవహారాల్లో నీవెలా తల దూరుస్తావు అన్నట్లుగా వాగ్వాదం కూడా జరిగిందని తెలిసింది. అయితే

మిగతా 2లో

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



- పెనుకొండ మున్సిపాలిటీ అభివృద్ధి జోరు.. రూ.20 కోట్ల పనులకు శ్రీకారం
- తిమ్మాపురం, వెంకటరెడ్డిపల్లిలో రూ.2 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు. సుమారు 150 మందికి ఇంటి పత్రాల పంపిణీ చేసిన మంత్రి సవిత



**పెనుకొండ సెప్టెంబర్ 21 మనం న్యూస్ :**
కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకునేందుకు రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పెనుకొండ మున్సిపాలిటీలోని తిమ్మాపురం వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్న మంత్రి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల అమలుపై ఆరా తీశారు. ప్రజలకు ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా పెనుకొండ మున్సిపాలిటీలో ఇప్పటికే మంజూరైన సుమారు రూ. 20 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు త్వరలో శ్రీకారం చుట్టనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. అలాగే తిమ్మాపురం, వెంకటరెడ్డిపల్లి గ్రామాల్లో సుమారు రూ. 2 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను త్వరలో చేపట్టి పూర్తి చేస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ నూతన గృహాలతో పాటు పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

మిగతా 2లో

## వేదావతి వంతెన పనుల ఎప్పుడు పూర్తవుతాయో?...

### వరద వస్తే రాకపోకలు బంద్





- కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణమా?.. రాకపోకలు నిలిచిపోవడంతో అవస్థలు ?
- పనుల నాణ్యత, వేగంపై ఉన్నతాధికారులు దృష్టి సారించాలంటున్న ప్రజలు

**కణేకల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్:**
రాయదుర్గం-కణేకల్ మార్గంలోని మాల్యం గ్రామాల మీదుగా ఉరవకొండ కు వెళ్ళు మధ్య వేదావతి హగరి నదిలో చిన్న పాటి వరద నీటి ప్రవాహంకే రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు, ప్రయాణికులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెన నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతోనే ప్రస్తుత పరిస్థితి ఏర్పడిందని పలువురు ప్రయాణికులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వరద నీటి ప్రవాహం పెరిగిన సమయంలో ప్రత్యామ్నాయ రాకపోకల ఏర్పాట్లు లేకపోవడంతో గమ్యస్థానాలకు చేరుకోవడం కష్టంగా మారిందని వారు తెలిపారు. వంతెన పనులు నిర్ణీత గడువులో

మిగతా 2లో

# ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ఎంతో ఉపయోగం

సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో ఆర్‌వైఎస్ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్, అధికారులు మాట్లాడారు. ఇందులో భాగంగా పంటల పరిస్థితి, వర్షపాతం, భూమిలో తేమ నిల్వ, పెల్లెటైజ్డ్ పిఎం డిఎస్ ద్వారా సాగు చేస్తున్న విధానం తదితర అంశాలను తెలుసు కున్నారు. అనంతరం 5ఎకరాల విస్తీర్ణంలో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ విత్తన గుళికలతో విత్తనాలు వేసేకార్యక్రమం చేపట్టారు.తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో భూమిలో తేమనుసంరక్షించుకుంటూ సాగును కొనసాగించేందుకు పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ఉపయోగపడే విధానాన్ని రైతులకు వివరించారు. కూడేరు మండలం పంటలలో నెల రోజులులోపు ప్రకృతి వ్యవసాయ పద్ధతిలోకి మారుతామని పలువురు రైతులు ముందుకు వచ్చారు. ఆర్ వై ఎస్ ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ పెల్లెటైజ్డ్‌పిఎండిఎస్ ద్వారాసాగును కొనసాగించడం అభినందనీయ మన్నారు. భూమిలో తేమను కాపాడుకుంటూ పంటల వైవిధ్యాన్ని పెంచి ప్రకృతి వ్యవసా యాన్ని విస్తరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిటీఐటి డిపిఎం వి.లక్ష్మానాయక్, ఎస్పిఎం డా.నవీన్, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుభకర్, వైపి గణేష్, ఎన్ఎఫ్ఎఫ్ కీర్తన, ఎఫ్ఎంటీలు వన్నూరప్ప, కుళ్లాయప్ప,రైతు శివశంకర్, =ఎూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.







# తమ సమస్యలను పరిష్కరించక పోతే ఆందోళనను ఉధృతం చేస్తాం

– గ్రామ రెవెన్యూ సహాయకులు

**మడకశిర,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** గ్రామ రెవెన్యూ సాయకులు(వి ఆర్‌ఏ)లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం స్పందించక పోతే మాత్రం తమ ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని మడకశిర మండలం విఆర్ఏ ల యూనియన్ నాయకులు తెలిపారు.విఆర్ఏలు తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ వారు స్థానిక తహసీల్దార్ కార్యాల యందు చేపట్టిన నిరసన కార్యక్రమం సోమవారం 6వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా విఆర్ఏ యూనియన్‌నాయకులు మాట్లాడుతూ గ్రామ రెవె న్యూసహాయకులకు పేస్కెల్ ఇవ్వాలన్నారు.అర్హులైన విఆర్ఏలకు పదోన్నతి కల్పించాలన్నారు.ప్రస్తుతం నామినిగా విధులు నిర్వహిస్తున్న వారిని విఆర్ఏ లుగా నియమించాల్సిందిగా వారు కోరారు.ఏదిఏమైనను విఆర్ఏ డిమాండ్లను పరిష్కరించక పోతేమాత్రం ఏపీ విఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటి పిలుపు మేరకుతమ నిరసన,ఆందోళన సమ్మెను విరమించే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేసారు.మడకశిర మండలంలోని 41మంది విఆర్ఏలు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

తీసుకుంటామని, దాదాపు 20 సంవత్సరాలుగా ఇళ్లలో నివాసం ఉంటున్న పలువురు కుటుంబాలకు అవసరమైన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేసి సుమారు 150 మంది లబ్ధిదారులకు ఇంటి పత్రాలను మంత్రి సవిత స్వయంగా అందజేశారు. దీంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మంత్రి సవిత విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు సక్రమంగా బోధిస్తున్నారా అనే విషయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థులను తరలిస్తున్న ప్రైవేట్ స్కూల్ బస్సును మంత్రి పరిశీలించారు. డ్రైవర్ లైసెన్స్‌తో పాటు బస్సు ప్రమాణాలను పరిశీలించి, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా డ్రైవర్లు, యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి సవిత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# వేదావతి వంతెన పనులు ఎప్పుడు పూర్తవుతాయో?...వరద వస్తే రాకపోకలు బంద్

పూర్తి చేసి ఉంటే ప్రస్తుత ఇబ్బందులు తప్పేవని పలువురు అభిప్రాయపడు తున్నారు. పనులపై పర్యవేక్షణ ఏదీ?కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి పనులకు వేగం, నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో మాత్రం కొన్ని పనులు ఆలస్యమవు తున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు కూడా నిర్మాణ పను లను వేగంగా పూర్తి చేయడంతో పాటు నాణ్యత ప్రమాణాలను పాటిం చాలని పలుమార్లు అధికారు లకు, కాంట్రాక్టు సంస్థలకు సూచించారు.అయితే కణేకల్ మండలం లో కొన్ని అభివృద్ధి పనులు అనుకున్న వేగంతో సాగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల పనుల నాణ్యతపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయని, సంబం ధిత అధికారులు క్షేత్రస్థాయిలో తరచూ తనిఖీలు నిర్వహించి పనుల నాణ్యతను పరిశీలించాలని వారు కోరుతున్నారు. రాజకీయ పలుకుబడిపై చర్చ...కొంతమంది కాంట్రాక్టర్లకు రాజకీయ పలు కుబడి ఉండటంతో పనుల విషయంలో అధికా రుల పర్యవేక్షణ బలహీ నపడుతోందన్నఆరోపణలు స్థానికంగా వినిపిస్తు న్నాయి. అయితే ఈ ఆరో పణలకు సంబంధించి సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు తమ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఆరో పణలు వాస్తవమా కాదా అన్నది అధికారిక పరిశీలన తోనే తేలాల్సి ఉంది.ఉన్నతాధికారులు స్పందించాలి...వేదావతి హగరిలో ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వంతెన పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమా ణాలను ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిం చాలని స్థానికులు కోరుతున్నారు. వరదలు వచ్చి నప్పుడు ప్రయా ణికులకు ఇబ్బందులు లేకుండా తాత్కాలిక ప్రత్యామ్నాయమార్గాలు, భద్రతా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తు న్నారు.ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు వేగంగా, నాణ్యతతో పూర్తయితేనే ప్రభుత్వ లక్ష్యం నెర వేరుతుందని స్థానికులు పేర్కొంటు న్నారు. గతం లోనూ పలు మార్లు గ్రావెల్ వేసిన ఫలితం లేకపో వడం గమ నార్హం. మరో కథనం లో మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు వాటి ప్రస్తుత పరిస్థితి,అర్ధంతరంగా ఆగిన పనుల పై పూర్తి సమా చారం,ప్రస్తుతం జరుగ ుతున్న పలు పనుల్లో నాణ్యత,అధికారుల మౌనం వెనుక అంతర్యం, అలాగే పాఠశాల ల వంటి వివిధ పనులు వంటి వాటిపై మరింత సమాచారం తో పాఠకుల ముందుకు తెస్తుంది 'మనం దినపత్రిక '.


# ప్రభుత్వ భూమి అమ్మ( పంప )కాల్లో... తెలుగు తమ్ముళ్ల డిష్యూమ్ డిష్యూమ్!

ఏం జరిగిందో ఏమో కానీ ఫైనల్ గా వారంతా ఒక్కటై ( రూ లకారాల పంపకాలతో ఆ భూమిలో ) రెవెన్యూ వారు తొలగించిన అప్పటి ప్లాట్ రాళ్లను సైతం మళ్లీ ఏర్పాటు చేసుకొని ఈసారి ఏకంగా రిజిస్ట్రేషన్లు కూడా చేసుకుంటున్నారని తెలుస్తుంది.

**ఆ వివరాలను ఓసారి పరిశీలిస్తే....** అనంతపురానికి కూతవేటు దూరంలోని కక్కలపల్లి పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 213 లో ఈ భూభాగోతం యథేచ్ఛగా సాగుతోంది. 1.70ఎకరాల ప్రభుత్వ భూమిని అధికార అండతో ప్లాట్లుగా మార్చేసి, రిజిస్ట్రేషన్లు చేసేస్తూ కోట్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారులు మాత్రం కంటితుడుపు చర్యలతో కాకమ్మ కథలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని స్థానికులు ఆరోపణ.

**ప్రజలే బలి... నేతలే లబ్ధిదారులు!**

ఈ అక్రమ లేఔట్లలో ప్లాట్లు కొని మోసపోతున్నది మాత్రం అమాయక స్థానిక ప్రజలేననీ. ఒక పక్క ప్రభుత్వ భూమిని అమ్ముకుంటూ, మరో పక్క కొందరు రెవెన్యూ సిబ్బంది, స్థానిక పాలకులు రూ.కోట్లు సంపాదిస్తూ జేబులు నింపుకుంటున్నారనీ ఈ కథనంతో చెప్పక తప్పడం లేదు. ఇంత జరుగుతున్నా జిల్లా ఉన్నతాధికారులు, ముఖ్య పాలకులు చోద్యం చూస్తూ మౌనంగా ఉండటం వెనుక పెద్ద తతంగమే ఉందనే చర్చ సాగుతోంది.ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన అధికారులే అమ్మకానికి సహకరిస్తుంటే, ఇక సామాన్యుడికి న్యాయం ఎక్కడ జరుగుతుందని ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. ఈ భూ కబ్జాపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి.మరో కథనంలో 213 సర్వే నెంబర్ లో లబ్ధి పొందిన నేతలు, అధికారుల పేర్ల జాబితాను, ఇందులో తహసిల్దార్ ప్రమేయం ఎంత అన్నది బహిర్గతం చేస్తామని ఇందుమూలంగా మనం తెలియజేస్తున్నాము.



కబ్జా చేద్దాం రండి!

- డీ-పట్టా భూములన్నీ మనవే..
- డబ్బు కొట్టు.. పట్టా పట్టు
- వీఆర్ఏ అండదండలతో చెలరేగిపోతున్న కబ్జాదారులు
- అక్రమార్కులకు బాసటగా నిలిచి..
- రూ.లక్షల్లో దండుకుంటున్న వైనం
- కక్కలపల్లి పంచాయతీలో కొనసాగుతున్న 'భూ' దందాపై ప్రత్యేక కథనం

అనంతపురం రూరల్, జూలై 2 మనంన్యూస్ :

>> 2లో..


మనం శుక్రవారం - 3 - జూలై - 2026

వీఆర్ఏ మనోడే..

కబ్జా చేద్దాం రండి !

(మొదటి పేజీ తరువాయి)

కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు : తహసిల్దార్ ఉదయ్ భాస్కర్



# మూఢనమ్మకాలు, దురాచారాలపై చైతన్యం కల్పించిన గురజాడ

గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా సంయుక్త కలెక్టర్ సి.విష్ణు చరణ్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :**

అనంతపురము జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత, సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, జిల్లా రెవెన్యూ అధికారి ఎ. మలోల తదితర అధికారులతో కలిసి పాల్గొని గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాగురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి, సమాజ సంస్కరణకు అందించిన విశిష్ట సేవలను వారు స్మరించుకున్నారు. జేసి మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు, సామాజిక దురాచారాలను తన రచనల ద్వారా ఎత్తిచూపి ప్రజల్లో చైతన్యం కల్పించిన గురజాడ అప్పారావు సాహితీ సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలుగు భాషను ప్రజలకు మరింత చేరువ చేస్తూ వ్యవహారిక భాషకు ప్రాధాన్యత కల్పించడంలో గురజాడ అప్పారావు కృషి విశేషమైనదని తెలిపారు. ఆయన రచనలు నేటికీ సమాజానికి స్ఫూర్తి నిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రమణ రెడ్డి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ అలెగ్జాండర్, కోఆర్డినేషన్ సెక్షన్‌సూపరింటెండెంట్‌యుగేశ్వరి దేవి, రియాజ్, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

- అందిన ప్రతి అర్జీని సకాలంలో పరిష్కరించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ఆదేశం



**పుట్టపర్తి, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తి రైల్వే స్టేషన్ సమీపంలోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను కలెక్టర్ స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో అర్జీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి, అర్హత మేరకు పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సోమవారం మొత్తం 333 అర్జీలు అందాయి. వాటిపై తగిన చర్యలు తీసుకుని పరిష్క రించేందుకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేశారు. ప్రతి అర్జీపై అధికారులు బాధ్యతగా స్పందించి, పరిష్కార వివరాలను నమోదుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో కొండయ్య, పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తాగునీటి ఫిర్యాదులపై కలెక్టర్ సీరియస్



- 22 ఫిర్యాదులు.. తక్షణ పరిష్కారానికి ఆదేశం
- నీటి సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు
- క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్

**పుట్టపర్తి, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 10.30 గంటల వరకు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన 'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో ప్రజల నుంచి తాగునీటి సరఫరా, పైపులైన్ల లీకేజీలకు సంబంధించి మొత్తం 22 ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని క్షేత్రస్థాయిలో వెంటనే పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. తంబలపల్లె, కదిరి, కొత్తచెరువు, హిందూపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యల నివేదికలను తక్షణమే సమర్పించాలని అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన ప్రతి ఫిర్యాదుకు సంబంధించి పూర్తి వివరాలను నమోదు చేయాలని సూచించారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి...'డయల్ యువర్ కలెక్టర్' కార్యక్రమంలో తమ సమస్యలను తెలియజేయలేకపోయిన ప్రజలు తాగునీటి సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ 08555-289039 నంబర్‌ను సంప్రదించాలని జిల్లా యంత్రాంగం సూచించింది. ప్రజలకుతాగునీటిఎద్దడికలగకుండా జిల్లా యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉంటుం దని కలెక్టర్‌తెలిపారు. తాగునీటి సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్వో కొండయ్య,ఆర్‌డబ్ల్యూఎస్ఎస్ఈ మురళీధర్, డీపీఓ సమత, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు

# సైన్స్ సెమినార్‌లో గోరంట్ల విద్యార్థిని బిందుశ్రీ ప్రతిభ

జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక



**గోరంట్ల సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** సైన్స్ సెమినార్ పోటీలలో గోరంట్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని బిందుశ్రీ ప్రతిభ చాటింది. శనివారం బీడుపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సెమినార్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత తెలిపారు. 'ఎనర్జీ బాస్కెట్ 2047 : ప్రాస్పెక్టస్ అండ్ ఛాలెంజస్' అనే అంశంపై బిందుశ్రీ ఆరు నిమిషాల పాటు అనర్గళంగా ప్రసంగించిందని గైడ్ టీచర్ అనసూయమ్మ తెలిపారు. అనంతరం న్యాయనిర్ణేతలు అడిగినప్రశ్నలకువిషయ పరిజ్ఞానంతో విశదంగా సమాధానాలు ఇవ్వడం ద్వారా ఆకట్టుకుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 40 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్ పోటీలు ఈ నెల 24, 25 తేదీల్లో విజయవాడలో నిర్వహించనున్నట్లు జిల్లా సైన్స్ అధికారి తనూజ్ కుమార్ ఒకప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన బిందుశ్రీతో పాటు గైడ్ టీచర్ అనసూ యమ్మను జిల్లావిద్యాశాఖఅధికారులు,ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు

# కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలి



**గాండ్లపెంట సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండలతహసిల్దార్ కార్యాలయంలో సోమవారం సిపిఐ మండల కార్యదర్శి శ్రీరాముల నాయుడు, సిపిఎం మండలకార్యదర్శి కేకేరాజారెడ్డి ఆధ్వర్యంలో వామపక్షనాయకులు తహసిల్దార్‌కు వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాండ్లపెంట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులు, వ్యవసాయ కూలీలు, పశుపోషకులను ప్రభుత్వం తక్షణమే ఆదు కోవాలని కోరారు. వ్యవసాయ రుణాలను మాఫీ చేసి రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయాలని, మండలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పశుగ్రాస కొరత లేకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మండల వ్యాప్తంగా గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పనులను నిరంతరం కొనసాగిస్తూ వ్యవసాయ కూలీలకు స్థానికంగా పని కల్పించాలని కోరారు. రైతులకు సబ్సిడీపై ఉలవలను 100 శాతం ఉచితంగా అందించాలని, కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులు,కూలీలు,పశుపోషకులకు అవసరమైనసహాయాన్ని అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటప్ప వెంకటేష్ నాయక్ తిమ్మయ్య రామంజులు తిమ్మయ్య నాయుడు రెడ్డప్ప రైతులు పాల్గొన్నారు

# పౌష్టికాహారాన్ని పిల్లలకి అందించాలి



**ఆత్మకూరు సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** మండల కేంద్రం ఆత్మకూరులో సోమవారం అంగన్వాడి కేంద్రం 1లో శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ మూడు నుండి ఆరేళ్ల లోపు పిల్లలు ఎదుగుదలకు తినే ఆహారాల గురించి వివరించారు ఆహారపు అలవాట్లు పరిశుభ్రత గురించి పిల్లల తల్లులకు అంగన్వాడీ కార్యకర్తలు వివరించాలని సూచించారు

# విద్యుత్ షాక్ తో విద్యార్థిని మృతి..



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** మండల కేంద్రంలో సోమవారం ఘోరం చోటుచేసుకుంది. మారుతినగర్ లో ఒక విద్యార్థిని స్నానం కోసం నీటిలో వాటర్ హీటర్ ఉన్న సమయంలో ముట్టుకుని మృతి చెందడం జరిగింది. వివరాల కెళితే స్నానంకి బక్కెట్లో హీటర్ పెట్టిన విద్యార్థిని దివ్య 12.బ్రష్ బక్కెట్లో పడిపోవడం తో బ్రష్ కోసం బక్కెట్లో చెయ్యి పెట్టివిద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. శవాన్ని పీఎం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపుబోరున విలపిస్తున్నతల్లితల్లిదండ్రులు బంధువులు. ఈ విషయాన్ని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టిన పోలీసులు.

# పంది పర్తిలో గుర్తుతెలియని శవంలభ్యం..

ఎవరికి తెలియకుండా పూడ్చివేసిన వైనం..

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** సోమందేపల్లి మండల పరిధిలో భయానక విషాదం చోటుచేసుకుంది. మండల పరిధిలోని పందిపర్తి పంచాయతీలో ఒక గుర్తు రాని వ్యక్తి శవాన్ని పూడ్చివేయడం జరిగింది. ఈ విషయంలో నిజా నిజాలు పోలీసుల దర్యాప్తులో తేరాల్సి ఉంది. గ్రామస్తులు ఎవరికిసమాచారం లేదు. బయట ప్రదేశంలోని వ్యక్తినిబయట ఇతర కారణాల వల్ల చంపి పంది పర్తిలో నా పని పూర్తి వేయడం జరిగినట్లు సమాచారం.

# నిడగల్లు శ్రీ యోగా లక్ష్మీనరసింహ స్వామికి సప్త నాగ కిరీటం బహుకరణ

### - దాతలు దేవస్థానం అభివృద్ధి కమిటి మాజీ చైర్మన్ కరికెర సత్యనారాయణ రావు సోదరులు



**అమరాపురం,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** అతి పురాతనమైన నిడగల్లు క్షేత్రం కొండలో వెలసిన శ్రీ యోగా లక్ష్మీనరసింహాస్వామి వారికి దేవస్థానం అభివృద్ధి కమిటి సేవా ట్రస్ట్ మాజీ చైర్మన్ గుడిబండ మండలం,కరికెర గ్రామానికి చెందిన సత్యనారాయణ రావు సోదరుడు కృష్ణమూర్తి జన్మదినోత్సవం సందర్భంగా సోమవారం సప్త నాగ కిరీటంను బహుకరించినట్లు దేవస్థానం ప్రధాన అర్చకులు హరీష్ బట్టర్ తెలిపారు.స్వామి వారికి ఉదయం వివిధ అభిషేక ములు జరిపి,ప్రత్యేక అలంకరణ చేసి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వితరణ చేసారు.అనంతరం కృష్ణమూర్తి జన్మదిన దినోత్సవంలో భాగంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి భక్తులకు స్వీట్లు పంచిపెట్టారు. అన్నదాసోహం చేపట్టారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటి మాజీ చైర్మన్ సత్యనారాయణరావు కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ కావేలమ్మకు ప్రత్యేక పూజలు

### భక్తిశ్రద్ధలతో ఉరుములతో నృత్యం చేసిన మాజీ మంత్రి రఘువీరారెడ్డి



**మడకశిర,సెప్టెంబర్ 21, మనంన్యూస్:** మడకశిర మండలం,గోవిందా పురం పంచాయతీగొల్లహట్టి సమీపంలోనికొండపై ఉన్న శ్రీ కావేలమ్మకు సోమవారం ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈసందర్భంగాకొండపై వెలసినశ్రీ కావేలమ్మకుపూజలో భాగంగాసన్నిదానంలో సాంప్రదాయబద్దంగా నిర్వహించే కంబళిపై బురుగులు,బెల్లం,కొబ్బరి కాయలతో ప్రసాదం పెట్టి ఉరుములతో కూడిన నృత్యంచేస్తూమాజీమంత్రి,కాంగ్రెస్‌వర్కింగ్ కమిటి సభ్యులు,నీలకంఠా పురం దేవస్థానములు కమిటి చైర్మన్ డాక్టర్ ఎన్. రఘువీరారెడ్డి భక్తులను, ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి కుటుం బసభ్యులతోకలిసిశ్రీకావేలమ్మఅమ్మవారికిప్రత్యేకపూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.మహా మంగళ హారతి,తీర్థప్రసాదంస్వీకరించారు.భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేసారు.ఈ కార్యక్రంలోగోవిందాపురం,చుట్టూప్రక్కలగ్రామాలప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



# మడకశిరలో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం శంకుస్థాపనలు

- నగరపంచాయతీ పరిధిలో రూ 2.5 కోట్లతో సీసీ రోడ్లు ప్రారంభోత్సవం
- హాజరైనఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీఎమ్మెల్సీ తిప్పేస్వామిలు





**మడకశిర,సెప్టెంబర్ 21,మనం న్యూస్:** మడకశిర నగరపంచాయతీ పరిధిలో సోమవారం వివిధ అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం శంకుస్థాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్.లక్ష్మీ నారాయణ,కమిషనర్ మురళీదర్ తదితరులు కలసి పట్టణంలో రూ 2.50 కోట్లు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లును వారు ప్రారంభించారు.యాదవ కాలనీ, శివ పురం, మారుతినగర్, బాలాజీనగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లను ప్రారంభించడంతో పాటు రైతు బజార్ ఏర్పాటుకు భూమిపూజ చేసి, సులభ్ కాంప్లెక్స్ ప్రారంభం చేసారు.అంతకుముందు మడకశిర నియోజక వర్గంలోని 5మండలాలకు చెందిన కూటమి నాయకులు,కార్యకర్తలు కలసి పట్టణంలో ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మడకశిర సమగ్ర అభివృద్దే లక్ష్యంగా మరిన్నిఅభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని అయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి



క్లస్టర్‌కన్వీనర్,మాజీసర్పంచ్ గుండుమల చంద్రప్ప, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, మాజీ చైర్మన్ నరసింహ, రాజా,టిడిపి మండల కన్వీనర్‌కల్లుమర్రినాగరాజుపట్టణ కన్వీనర్ నాగ రాజు,మాజీ కౌన్సిలర్లు,డైరెక్టర్‌రామకృష్ణ, తాలూకా కమిటీ సభ్యులు, కార్యకర్తలు, నాయకులు, క్లస్టర్లు, కో-క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, అనుబంధ కమిటీ సభ్యులు,డీలర్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎన్‌డిఎ కూటమి కుటుంబ సభ్యులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్‌తో రైతుకు భరోసా

### గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామ పరిధిలో పర్యటించి 70 ఎకరాల పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ సిట్రస్ కాంపాక్ట్ బ్లాక్‌ను పరిశీలించిన ఆర్‌వైఎస్‌ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్,



**గార్లదిన్నె , సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామ పరిధిలో పర్యటించి 70 ఎకరాల పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ( ప్రీ - మెన్ సెన్స్ డ్రై సౌయింగ్ ) సిట్రస్ కాంపాక్ట్ బ్లాక్‌ను ఆర్ వైఎస్‌ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ (ఈవిసి) టి.విజయ్ కుమార్ ఐ.ఏ.ఎస్ (రిటైర్డ్), జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, సిటీడిఐఓ డిపిఎం వి.లక్ష్మానాయక్, తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంటల పరిస్థితి, పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ ద్వారా సాగు చేస్తున్న విధానం, వర్షపాతం పరిస్థితులు మరియు భూమిలో తేమ నిల్వపై ఆర్‌వైఎస్‌ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ భూమిలో తేమను కాపాడుకుంటూ సాగును కొనసాగించేందుకు పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ఉపయోగపడుతున్న తీరును వారు పరిశీలించారు.ఈ సందర్భంగా ఆర్ వైఎస్‌ఎస్ ఈవిసి టి.విజయ్‌కుమార్‌మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ వర్షపాతం ఉన్నప్పటికీ పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ద్వారా సాగును కొనసాగించడం అభినందనీయమన్నారు. భూమిలో తేమను కాపాడుకుంటూ పంటల వైవిధ్యంతో రైతులు సాగునుకొనసాగించాలనిసూచించారు. ఇప్పుడున్న ప్రకృతి వ్యవసాయంతో రైతులు అధిక దిగుబడి పొందవచ్చన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల్లో పెల్లెటైజ్డ్ పిఎండిఎస్ తో రైతుకు భరోసా లభిస్తుందన్నారు. జిల్లాలో కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ ద్వారా పంటల సాగు చేపట్టాలన్నారు.ఈ కాంపాక్ట్ బ్లాక్ వేయడం వల్ల 30 మంది రైతులు 150 ఎకరాలు ప్రకృతి వ్యవసాయంలో పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ చేసుకోడానికి ముందుకు వచ్చారు. అనంతరం మరో 4 ఎకరాల్లో కాంపాక్ట్ బ్లాక్‌లో పెల్లెటైజ్డ్ పీఎండీఎస్ విత్తన గుళికలతో విత్తనాలు వేశారు. వర్షపు నీటిని సమర్థంగా వినియోగించుకోవడం, భూమిలో తేమను నిలుపుకోవడం, పంటల వైవిధ్యాన్ని పెంచడం మరియు ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా సాగు చర్యలు చేపట్టడంపై రైతులకు ఆర్ వై ఎస్ ఎస్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్, జిల్లా కలెక్టర్ సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిటీడిఐఓ లక్ష్మనాయక్, ఎస్పిఎం డా.నవీన్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, వ్యవసాయ శాఖ ఏడి వెంకట్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్, ఉద్యాన అధికారి రత్న కుమార్, పశువైద్యాధికారి డా.రమేష్, ఏపిఓ ఒబన్న, ఎఫ్ఎంటి నందిని, ఏఈఓ సూర్య హరిబాబు, విఏఏ అశ్విని, ఏహెచ్ఏ, టెక్నికల్ అసిస్టెంట్లు మరియు ఆర్ వై ఎస్ ఎస్ సిబ్బంది, మాజీ సర్పంచ్ ఎర్రిస్వామి, రైతులు జయరాములు, సుబ్బయ్య, కృష్ణయ్య, మహిళా రైతులు మానస, నందిని , తదితరులు పాల్గొన్నారు.



# రొళ్లలో స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి సిద్ధం

### బిజెపి సీనియర్ నాయకుడు రవిభూషణ్

**రొళ్ల,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** త్వరలోనే జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు రొళ్ల మండల బిజెపి సిద్ధం కావాలని బిజెపి సీనియర్ నాయకుడు ఎస్.రవిభూషణ్ పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన రొళ్ల లో సోమవారం బిజెపి మండల స్థాయి పార్టీ శ్రేణులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిభూషణ్ మాట్లాడుతూ త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నాయకులు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని, మండలంలోని ప్రతి పంచాయతీ లొ బిజెపి జండా ఎగురువేయాలన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలొ ఏవిదంగా ప్రపంచంలో భారతదేశం బలపడుతూ విశ్వ గురువుగా మారుతూందో అదే విదంగా రాష్ట్రంలో మాధవ్ నాయకత్వంలో,శ్రీ సత్య సాయి జిల్లాలో గోరశీట్ల శేఖర్ స్వామి వారి నాయకత్వం లొ బిజెపి బలపడాలని అయన తెలియచేసారు. మండల బిజెపి



అధ్యక్షుడు బద్రినాయక్ అధ్యక్షతన సమావేశం జరిగిశీది. ఈ సమావేశంనకు ముఖ్య అతిథి గా గుడిబండ మండలం బిజెపి నాయకుడు జిబి సుధాకర్, గుడిబండ మండలం బిజెపి అధ్యక్షుడు ఉమేష్ లు హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు నారాయణప్ప, రాయుడు, నాగరాజు, నరసింహప్ప, లక్షన్న, పరమేష్, రవి, ఫణికుమార్, మంజునాథ్ నాగరాజు, గోవిందు, పూజారప్ప తదితరులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ఓపి సేవలో హెచ్‌ఓడీలు లేకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి



- సర్వజనాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి
- అన్ని వార్డులు, ఓపి విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎమ్మెల్యే
- ఓపి సేవల్లో హెచ్‌ఓడిలు లేకపోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి అసంతృప్తి
- వైద్యులు వైద్య సిబ్బంది కొరత లేకుండా చూస్తామన్న ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కేంద్రం లోని సర్వజనాస్పత్రిని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇవాళ ఉదయమే ఆసుపత్రికి వెళ్లి అన్ని విభాగాల వార్డులను సందర్శించారు. అక్కడ రోగులతో మాట్లాడి వైద్య సేవలు గురించి ఆరా తీశారు. అలాగే అన్ని ఓపి విభాగాలను కూడా ఆయన పరిశీలించారు. అక్కడ క్యూలైన్లలో ఉన్న ప్రజలతో మాట్లాడారు. అయితే ఓపి సేవలో హెచ్వోడీలు లేకపోవడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై సూపరింటెండెంట్ ను వివరణ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మొత్తం 560 పడకల మాత్రమే ఉన్నాయని.. కానీ ఇక్కడ ఇన్ పేషెంట్లు 1200 మందికి పైగా ఉన్నారన్నారు. ప్రతిరోజు 2000 నుంచి 2300 వరకు ఔట్ పేషెంట్లు ఇక్కడ వైద్య సేవలు పొందుతున్నారన్నారు. సోమవారం రోజు 3వేల మంది వరకు కూడా ఇక్కడికి వస్తున్నారన్నారు. జిల్లా నుంచే కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా వైద్య సేవలు కోసం వస్తున్నారన్నారు. దీనివలన ప్రస్తుతం ఉన్న సిబ్బంది అలాగే సౌకర్యాలు సరిపోవడం లేదని ఇదే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామన్నారు.వైద్యులు, వైద్య సిబ్బందితోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరినట్లు చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ నిధులతో పాటు సిఎస్ఆర్ ఫండ్స్ తో ఇక్కడ మదర్ మిల్క్ బ్యాంక్ వంటివి ఏర్పాటు చేశామన్నారు. గతంలో మదర్ మిల్క్ బ్యాంక్ తిరుపతి, కాకినాడలో మాత్రమేఉండేదని..కానీ ఇప్పుడు అనంత పురంలో ఏర్పాటు చేసిన మదర్ మిల్క్ బ్యాంక్ రాష్ట్రంలోని అగ్రగామిగా ఉందన్నారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై కూడా తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని... అయితే ఇక్కడ సిబ్బంది కొరత వలన ఇలాంటి సమస్య ఉందని..దీనిని త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సూపర్డెంట్ మల్లీశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ట్రెల్లిస్ స్కూల్‌ని సీజ్ చేయాలి

### పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ డిమాండ్




**అనంతపురం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ప్రజా సమస్యల వేదికలో కలెక్టర్ కార్యాలయంలో విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ట్రెల్లిస్ స్కూల్ నీ సీజ్ చేయాలని వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, జై భీమ్ రావు భారత్ పార్టీ అర్బన్ ఇన్చార్జ్ కొడవండ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు హిమాం, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మంత్రి సుదర్శన్,ఏ ఎఫ్ డి ఎస్ జిల్లా కార్యదర్శి సీఎం సిద్దు, యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి భీమేష్, ఏఎఫ్‌డి వైఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి బ్రహ్మ, ఈడిగ సంఘం నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ ఒక మైనర్ బాలికపై అసాధారణమైనటువంటి సంఘటన జరిగింది. ఈనెల రెండో తారీఖున ఇది జరిగి 20 రోజులు కావస్తున్న ఇంతవరకు ఆ స్కూలుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు ,ఆ స్కూల్లో జరిగిన సంఘ టనపై డీఈఓ ఒక త్రీ మెన్ కమిటీ వేసి విచారణ చేయడం జరిగింది. ఆ స్కూల్ పై చర్యలు తీసుకుంటానని స్వయాన డీఈఓ గారు మూడు రోజుల క్రితం డీఈఓ ఆఫీస్ దగ్గర మీడియా ద్వారా వెల్లడించడం జరిగింది. మూడు రోజుల గడువు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ట్రెల్లిస్ స్కూల్ పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టే ఈ రోజు కలెక్టర్ కార్యాలయంలో ఇంకా స్కూలు సీజ్ చేయలేదని వినతి పత్రం ఇవ్వడం జరిగింది దీనిపై డీఈఓ గారు మాట్లాడుతూ త్రీ మెన్ కమిటీ ద్వారా వచ్చిన రిపోర్టును మరియు ఆ ఆ స్కూల్లో జరిగిన సంఘటన ఆధారంగా ఆర్జేడికి పంపడం జరిగింది పూర్తిస్థాయిలో న్యాయబద్ధమైన విచారణ జరిగింది దీనిపై కచ్చితంగా చర్యలు తీసుకుం టామని మూడు మూడు రోజులలో స్కూల్ పై చర్యలు తీసుకుంటామని డిఈఓ చెప్పడం జరిగింది. దీనిపై మేము మాట్లాడుతూ ఆ స్కూల్ పై సెల్ఫోన్ టవర్ ఉంది రేడియేషన్ కారణంగా విద్యార్థులు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉంది రెండు స్కూల్లకి కలిపి ఒకే ప్రిన్సిపల్ మైంటైన్ చేయడం నేరం ఇన్ని అఘాయిత్యాలు ఆ స్కూల్లో జరిగిన ఇంతవరకు అధికారులుఆస్కూలుపైఎందుకు చర్యలు తీసుకోలేదు అర్థం కాని పరిస్థితి ఇప్పటికైనా జరిగిన సంఘటన ఆధారంగా ట్రెల్లిస్ స్కూల్ సీజ్ చేయాలి, బాధితురాలకిన్యాయం చేయాలని కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో భాస్కర్, మధుసూదన్ ఇతర నాయకులు పాల్గొని మాట్లాడడం జరిగింది.



# గ్యాస్ కోసం వినియోగదారుల ఆవేదన

- ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు
- అమరావతి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీపై వినియోగదారుల ఆగ్రహం




**ధర్మవరం, సెప్టెంబరు 21, మనంన్యూస్ :** గ్యాస్ సిలిండర్ల సరఫరాలో జాప్యం, సేవల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ధర్మవరం అమరావతి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఫిర్యాదులు చేసినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. సిలిండర్ కోసం బుక్ చేసుకున్న తర్వాత కూడా రోజుల తరబడి వేచి చూడాల్సి వస్తోందని వాపోయారు.'స్టాకు లేదు' అంటూ జాప్యం..గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్నప్పటికీ ఏజెన్సీ వద్ద స్టాకు లేదంటూ సరఫరాలో జాప్యం చేస్తున్నారని పలువురు వినియోగదారులు తెలిపారు. సకాలంలో సిలిండర్ అందక ఇళ్లలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. సమస్యను ఏజెన్సీ నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్పందన లేదని ఆరోపించారు.ఫిర్యాదులు చేసినా పరిష్కారం లేదని ఆరోపణగ్యాస్ సరఫరా, డెలివరీ తదితర అంశాలపై గతంలో పలుమార్లు ఫిర్యాదులు చేసినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని వినియోగదారులు పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం ఏజెన్సీ వద్ద నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. తమ సమస్యను అధికారులు పట్టించుకోవాలని కోరారు.

కాళ్లు పట్టుకునే పరిస్థితి ఎందుకు?సమస్య పరిష్కారం కోసం చివరకు ఏజెన్సీ నిర్వాహకుల కాళ్లు పట్టుకునే పరిస్థితి రావడం దురదృష్టకరమని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ కోసం డబ్బులు చెల్లిస్తున్నప్పటికీ సక్రమంగా సేవలు అందడం లేదని ఆరోపించారు. అధికారుల జోక్యానికి వినతి....వినియోగదారుల ఇబ్బందులపై జిల్లా అధికారులు స్పందించి అమరావతి హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ సేవలపై సమగ్రంగా పరిశీలన చేయాలని వారు కోరారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు సకాలంలో సిలిండర్ల సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్, సంబంధిత మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ సమస్యపై దృష్టి సారించాలని వినియోగదారులు కోరారు.

# పేద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత



**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్,పుట్టినిల్లు ఆశ్రమంఆధ్వర్యంలో చైర్పర్సన్‌డాక్టర్ ఎస్.నిర్మలమురళి చేతుల మీదగా పేద మహిళ కుటుంబానికి నిత్యవసర సరుకులను అందించారు. అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన అరుణ (38), అనే మహిళకు జైఅనే 5 ఏళ్ల బాబు ఉన్నాడు. ఇతను పుట్టుకతోనే శారీరకంగా, మానసికంగా అనారోగ్యంతో ఉన్నారు. ఒంటరి మహిళగా ఉంటూ అరుణ కూలీ పనులు చేస్తూ జీవనం సాగించేది. వీరి ఆర్థిక పరిస్థితిని గమనించిన నిర్మలమురళి రెండు నెలలకు సరిపడా 40 రకాల నిత్యవసర వస్తువులను అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ.. ట్రస్ట్ సభ్యులు మళగవేలి లక్ష్మిరెడ్డి పుట్టినరోజును పురస్కరించుకొని ఈ కార్యక్రమానికి సహకారం అందించారన్నారు. అవసరంలోనూ ఆపదలోన ఉన్న పేదలకు వీలున్న ప్రతి ఒక్కరు ఏదో ఒకరూపంలో సహాయం చేయాలన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అండగా నిలుస్తూ,దేవుడు ఇచ్చినకొంతలో సహాయసహకారాలను,దాతల సహకారంతోనూ సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. మరింత మంది పేదలకు సహాయం చేసే బాధ్యత ఇవ్వాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 23న అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశం

### - ఎంపీడీఓ రామారావు



**అమరాపురం,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** ఇదే నెల 23న బుధవారం అమరాపురం మండల సర్వసభ్యుల సమావేశంను నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి.రామారావు తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ భవనంనందు ఎంపీపీ ఆర్.ఈరన్నఅధ్యక్షతన బుధవారం ఉదయం 10.30గంటలకు జరిగే సమావేశంనకుజడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యులు,ఇతరాత్ర ప్రజాప్రతినిధులు,వైస్ ఎంపీపీలు, కోఅప్షన్‌సభ్యులు హాజరుకావాల్సిందిగా అయన కోరారు. అదేవిదంగా మండలంలోని అన్ని శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తమ తమ శాఖల పరిధిలో చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాల నివేదికలతో సమావేశంనకు తప్పక హాజరు కావాల్సిందిగా ఎంపీడీఓ రామారావు తెలిపారు

# కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోండి

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమందేపల్లి సిపిఐ పార్టీ మండల సమితి తరపున సోమందేపల్లి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలనికోరుతూ తాసిల్దార్‌జిమారుతిప్రసాద్కువినతిపత్రం అందించారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో కరువు మండలంగా ప్రకటించి రైతులు కౌలు రైతులను వ్యవసాయ కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నా మన్నారు. అందులో భాగంగా కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలి, ఇన్పుట్ సబ్సిడీ పంట నష్టపరిహారం నష్టపోయిన రైతులందరికీ వెంటనే ఇన్పుట్ సబ్సిడీ మరియు పంట నష్టపరిహారంఅందజేయాలి, రుణమాఫీ ప్రతిరైతుకు రెండులక్షల వరకు రుణమాఫీచేయాలి,ఉద్యాన పంటలకుతక్షణసాయం మండలంలో నష్టపోయిన టమోటా మామిడి అరటి వంటి ఉద్దాన పంటలకు తక్షణ సాయం కింద ఎగరాకు 50వేలరూపాయలు అందజేయాలి,రైతులుఆత్మహత్యలకు పాల్పడకుండా ప్రభుత్వం వెంటనే ఆదు కోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రాజగోపాల్ మండల సమితి సభ్యులు చంద్రశేఖర్, మల్లేష్, రమేష్, రాజేష్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఈడిగ ఆదిమూర్తికి రాష్ట్ర సెరికల్చర్ కన్వీనర్‌గా నియామకం

**పార్టీ సేవలను గుర్తించి కీలక బాధ్యతలు అప్పగించిన బీజేపీ అధిష్ఠానం**



**లేపాక్షి, సెప్టెంబర్ 21(మనంన్యూస్):** బీజేపీ సీనియర్ నాయకులు ఈడిగ ఆదిమూర్తిని రాష్ట్ర సెరికల్చర్ కన్వీనర్‌గా నియమించిన సందర్భంగా లేపాక్షి మండల బీజేపీ అధ్యక్షుడు ఎం. నరసింహమూర్తి ఆధ్వర్యంలో పార్టీ నాయకులుఆదిమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. పార్టీకి ఆయన అందించిన సేవలను గుర్తించి రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, జిల్లాఅధ్యక్షులు శేఖర్‌స్వామి ఈనియామకంచేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బీజేపీ రాజు, ఉపాధ్యక్షులు గోపాల్,శేఖర్, సీనియర్‌నాయకులుగోవిందరెడ్డి,అవినాష్‌రెడ్డి,జిల్లా నాయకులు క్రిష్టప్ప, చిలమత్తూరు మండల మాజీ అధ్యక్షుడు హరిప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శివెంకటే, జిల్లా మహిళానాయకురాలు టి. వరలక్ష్మి, జిల్లా నాయకులు లక్ష్మీనారాయణప్పతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణనాథుల పూజల్లో పాల్గొన్న ఎంఎస్ రాజు డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు




**మడకశిర,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన గణనాథులకు సోమవారం ఎమ్మెల్యేఎంఎస్ రాజు,రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ ధోని శ్రీనివాస మూర్తిలు హాజరై వినాయ కుడికి ప్రత్యేక పూజలు జరిపించారు.మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు. గణేష్ ఉత్సవకమిటీనిర్వాహకులను వారు అభినం దిస్తూ శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వాల్మీకి సేవా సమితి నిర్వాహకులు,స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు,మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

**సీపీఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి**

**చిలమత్తూరు, సెప్టెంబర్ 21, మనంన్యూస్ :** చిలమత్తూరు మండల వ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో కరువు ఛాయలు నెలకొన్నాయనీ, వెంటనే కరువు మండలంగా ప్రకటించాలనీ సీపీఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోవింద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరువును జాతీయ విపత్తుగా ప్రకటించాలని కోరారు. రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలనీ, పంట నష్టపోయిన రైతులకు పరిహారం ప్రకటించాలనీ డిమాండ్ చేశారు. అలాగే కరువు నేపథ్యంలో విద్యార్థులకు ఫీజు రాయితీ కల్పించాలన్నారు. ఉద్యానవన పంటలకు తక్షణ సహాయంగా 50 వేల రూపాయలు అందజేయాలన్నారు. పశుగ్రాసం కొరత రాకుండా ప్రభుత్వమే పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల రైతు సంఘం కార్యదర్శి నరసింహారెడ్డి, సహాయ కార్యదర్శి అనిల్ కుమార్, శ్రీనివాసులు, నంజిరెడ్డి, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండలో ఆప్కో షోరూమ్‌ను ప్రారంభించిన మంత్రి సవిత



– ప్రతి ఒక్కరూ వారానికి ఒకసారైనా చేనేత వస్త్రాలు ధరించాలి



**పెనుకొండ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** పెనుకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆప్కో షోరూమ్‌ను సోమవారం మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ చేనేత కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. నేతన్నలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు నేతన్న సేవ పథకం ద్వారా అర్హులైన వారికి రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే వేలాది మంది నేతన్నలకు ఈ పథకం ద్వారా ప్రయోజనం కల్పించామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.చేనేత కార్మికులకు ప్రభుత్వం నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తోందని మంత్రి తెలిపారు. అదేవిధంగా పవర్‌లూమ్ కార్మికులకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు. నేతన్నలపై విద్యుత్ భారాన్ని తగ్గించి, వారి వృత్తికి మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు.50 సంవత్సరాలు పైబడిన అర్హత కలిగిన నేత కార్మికులకు నెలకు రూ.4,000 పింఛన్‌ని అందించే విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. చేనేత కుటుంబాలకు సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకుప్రభుత్వంకృషి చేస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 66 ఆప్కో షోరూమ్‌ల ద్వారా చేనేత ఉత్పత్తులకు విస్తృత మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. నేతన్నలు తయారు చేసిన వస్త్రాలకు మార్కెట్ కల్పించడంతోపాటు,ప్రజలకు నాణ్యమైన చేనేత వస్త్రాలు అందుబాటులోకితీసుకురావడమేఆప్కో షోరూమ్‌ల ప్రధాన ఉద్దేశమన్నారు. చేనేత ఉత్పత్తులను కొను



గోలు చేయడం ద్వారా నేతన్నల కుటుంబాలకు నేరుగా అండగా నిలిచినట్లవుతుందని పేర్కొన్నారు. చేనేత వస్త్రాలు మన సంస్కృతికి ప్రతీకలని, ప్రతి ఒక్కరూవారానికికనీసం ఒకసారైనా చేనేత వస్త్రాలు ధరించి నేతన్నలను ప్రోత్సహించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. చేనేత వస్త్రాల వినియోగం పెరిగితే నేతన్నలకు మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.చేనేత రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు నేతన్నలకు అవసరమైన సంక్షేమ పథకాలు, మార్కెటింగ్ సదుపాయాలు, ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు .ఈ కార్యక్రమంలో ఆర్డీవోఆనందరావు,ఎండీ కన్నబాబు ,రాజారాం, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, నగర కార్పొరేషన్ డైరెక్టర్ రంగేపల్లి వెంకటరమణ, కూటమినాయకులు,ప్రజాప్రతినిధులు, అధికారులు, చేనేతకార్మికులు, ఆప్కో సిబ్బంది పాల్గొన్నారు.

# సార్ పోలీస్ డిపార్ట్మెంట్ పేరుచెప్పి బెదిరిస్తున్నారు..



- మా స్థలాన్ని ఆక్రమించుకొని మమ్మల్నే భయభ్రాంతులకు గురిచేస్తున్నారు..
- కావాలనే ప్రతిరోజూ ఏదో ఒక గొడవపెట్టుకుంటున్నారు
- మాకు న్యాయం చేయాలని

**జిల్లా ఎస్పీకు ఫిర్యాదు చేసిన గొల్ల శిరీష**

**అనంతపురం, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** సార్.. మా స్థలాన్ని ఆక్రమించుకొని మమ్మల్నే భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, ప్రతి రోజూ ఏదో ఒక గొడవపెట్టుకుంటూ, మాకు చాలా ఇబ్బంది పెడుతున్నారని గొల్ల శిరీష పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా ఎస్పీ కు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా అనంతపురం నగరంలోని అరవింద నగర్, మిస్సమ్మ స్థలం పక్కన ఉన్న ఇంటి నెంబర్ 11/390 నందు, కాపురముంటున్నామన్నారు. అయితే 6 నెలల క్రితం మా పక్కింటిని అనంతమ్మ అనే మహిళ కొన్నదని, వాళ్లు ఇప్పుడు ఇల్లు కట్టుకుంటూ మా స్థలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా, పోలీస్ డిపార్ట్మెంట్ పేరుచెప్పి ఎవరినో పిలిపించి బెదిరిస్తున్నారని వాపోయారు. మేము ఇది సరైనది కాదని ప్రశ్నిస్తే, వారందరూ కలిసి మమ్మల్ని బూతులు తిడుతూ మాటి మాటికి కంప్లైంట్ ఇస్తూ, పోలీస్ స్టేషన్ కు పిలిపిస్తూ భయభ్రాం తులకు గురిచేస్తున్నారన్నారు. మాతప్పు లేక పోయినా మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారని, దయచేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

# దైవాలపై దాడులా..?

**▪ గురువులపై దాడులు క్షమించరానివి.. ▪ మెగా డీఎస్సీలో ఎలాంటి అక్రమాలు జరగలేదు ▪ జగన్‌కు దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలి: మంత్రి సవిత**



**పెనుకొండ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** గురువులను దైవంగా కొలిచే సమాజంలో ఉపాధ్యాయులపై దాడులు చేయడం క్షమించరాని నేరమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా దాడులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సోమవారం పెనుకొండలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. విజయవాడలోని శావ్ కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించేందుకు వచ్చిన ఉపాధ్యాయులపై వైసీపీ నాయకులు దాడులకు పాల్పడటం బాధాకరమన్నారు. "గురు బ్రహ్మ, గురు విష్ణుః, గురు దేవో మహేశ్వరః" అంటూ గురువులను దైవంగా భావించే సంప్రదాయం మనదని, అలాంటి గురువులపై దాడులు చేయడం సరికాదన్నారు.మెగా డీఎస్సీపై తప్పుడు ప్రచారం వద్దు:2025 మెగా డీఎస్సీలో టీచర్ అభ్యర్థులు రేయింబవళ్లు కష్టపడి విజయం సాధించారని మంత్రి సవిత తెలిపారు. వారి కష్టాన్ని తక్కువ చేసి చూపేలా మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయంటూతప్పుడుప్రచారంచేయడం సరికాదన్నారు. స్పోర్ట్స్ కోటాతో పాటు ఇతర కోటాల్లోనూ అక్రమాలకు తావులేకుండా నియామక ప్రక్రియ నిర్వహించామని, ఈ విషయాన్ని హైకోర్టు, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేశారని పేర్కొన్నారు.మెగా డీఎస్సీ, ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్–1 మూల్యాంకనంపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి సవిత అన్నారు. జగన్‌కు దమ్ము, ధైర్యం ఉంటే ఈ అంశాలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.డైవర్షన్ కోసమే దాడులు:లిక్కర్ కేసులు, గ్రూప్–1 మూల్యాంకన అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఉపాధ్యాయులపై దాడులకు పాల్పడు తున్నారని మంత్రి సవిత ఆరోపించారు. గ్రూప్–1 మూల్యాంకనానికి సంబంధించి సిట్ నివేదికలో పలు అంశాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఉపాధ్యాయులు, సామాన్య ప్రజలపై దాడులకు పాల్పడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జగన్ మాటలు నమ్మి పావులు కావొద్దు:: వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాజకీయ ప్రయోజనాల కోసం పావులుగా మారవద్దని మంత్రి సవిత సూచించారు. రాజకీయ నాయకుల మాటలు నమ్మి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు పాల్పడితే చివరకు నష్టపోయేది కార్యకర్తలేనని అన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రత లకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వపాలన, ప్రస్తుత ప్రభుత్వ పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఘనంగా తాడి వీరనాగమ్మ సన్నిదానంలో బిఎల్ఆర్ రుషికా శిల్పవారి తలనీలలు

### – అమ్మవారికి మొక్కు బడి తీర్చుకున్న బిఎల్ఆర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయ



**అమరాపురం,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** కర్ణాటకలోని తాడి వీర నాగమ్మ సన్నిదానంలో సోమవారం హిందూపురం పార్లమెంట్ కుంచిటి వక్కలిగా అధ్యక్షుడు,బిఎల్ఆర్ సిమెంట్ హాలో బ్రిక్స్ యజమాని మద్దనకుంట వీరక్యాతరాయ తన ముద్దుల కుమార్తె రుషికా తన సతీమణి శ్రీమతి శిల్పలు తలనీలలు కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు తమ ఇంటి ఇలవేల్పు శ్రీ తాడి వీరనగామ్మకు ప్రత్యేక పూజలు జరిపించి, మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీక రించారు.తమ మొక్కుబడిని తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో బంధువులు,భక్తులు పాల్గొన్నారు.





# కణేకల్లు సబ్‌రిజిస్ట్రార్ బసవరాజు సస్పెన్షన్



**కణేకల్లు సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** కణేకల్లు మండల సబ్‌రిజిస్ట్రార్‌గా ప్రస్తుతం విధులునిర్వహిస్తున్నబసవరాజును సస్పెండ్ చేస్తూ రిజిస్ట్రేషన్ల శాఖ డీఐజీ విజయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసినట్లు మాధ్యమాల్లో హల్ చల్ అవుతోంది. 2023--24 మధ్య కాలంలో తాడిపత్రి మండలం వీరాపురం గ్రామానికి చెందిన అసైన్డ్ భూములకు సంబంధించిన రిజిస్ట్రేషన్లు నిర్వహించిన వ్యవహారంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు తెలిసింది.అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై శాఖాపరంగా పరిశీలన చేపట్టిన అధికారులు, సంబంధిత వ్యవహారంలో సబ్‌రిజిస్ట్రార్ బసవరాజు పాత్రపై విచారణ జరిపినట్లు సమాచారం. ఈ క్రమంలో విధి నిర్వహణలో నిబంధనలను పాటించలేదన్న కారణంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు డీఐజీ విజయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేసినట్లు సంబంధిత వర్గాలువెల్లడించాయి.ప్రస్తుతంకణేకల్లుసబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న అధికారిపై సస్పెన్షన్ ఉత్తర్వులు వెలువడటంతో రిజిస్ట్రేషన్ల శాఖలో చర్చనీయాంశంగా మారింది. వీరాపురం గ్రామానికి సంబంధించిన అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ల వ్యవహారంలోమరిన్ని వివరాలువిచారణ అనంతరంవెలుగులోకివచ్చే అవకాశంఉంది.అయితే సస్పెన్షన్‌కుసంబంధించిన పూర్తికారణాలు,తదుపరి శాఖా పరమైన చర్యలపై అధికారికంగా మరింత సమాచారం వెలువడాల్సి ఉంది.

# తుమారా ప్రసాదు పై చర్యలు తీసుకోవాలి

### రాప్తాడు నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ అంకె కుల్లాయప్ప



**రాప్తాడు సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** నవభారత్ రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ భీమ్రావు అంబేద్కర్ పై కొంతమంది గిట్టని వారు బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఒక కుట్ర పూరితమైన అనుచిత వాక్యాలు చేయడమే కాకుండా ఒక కల్పిత నాయకుడు అని తప్పుడు పుస్తకం రచించిన పంది తుమారా ప్రసాదు పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్‌పార్టీ రాప్తాడునియోజకవర్గం పార్టీఇంచార్జ్ అంకె కుల్లాయప్ప అసెంబ్లీ ఇన్చార్జ్ పోతులయ్య అసెంబ్లీ ఇన్చార్జి టు వెట్టి ఓబులేసు అసెంబ్లీఅధ్యక్షరాలు కేరత్నమ్మ అసెంబ్లీఉపాధ్యక్షులు ఎల్ ఈశ్వరయ్య అసెంబ్లీ ప్రధానకార్యదర్శి బ్రహ్మయ్యఅసెంబ్లీ మహిళ కన్వీనర్ డి షకీలా తో కలిసి21-9-2026సోమవారం రాప్తాడు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ చేయడం జరిగింది.

# పిజిఆర్ఎస్ అర్జీలను గడువులోగా పరిష్కరించడంపై దృష్టి పెట్టాలి

### జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 21 మనం న్యూస్ :**
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించగా.. ఇందులో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ అర్జీలను స్వీకరించారు.జాయింట్ కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి, కిరణ్మయి, ఆనంద్, డీఎం సివిల్ సప్లైస్ రమేష్ ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 591 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. అందులో రెవెన్యూ క్లినిక్ కు సంబంధించి 269 అర్జీలు, ఇతర అర్జీలు 322 రావడం జరిగింది. ఇందులో అర్జీదారులతో మాట్లాడి వారి సమస్యలకు వెంటనే పరిష్కారం చూపించాలని అధికారులకు అక్కడికక్కడే జాయింట్ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ఎలాంటి పెండింగ్ ఉంచరాదన్నారు. అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అర్జీల పరిష్కారంపై నిత్యం మానిటర్ చేయాలని ఆదేశించారు. క్షుణ్ణంగా పరిశీలించి అర్జీలకు సత్వరమే పరిష్కారం చూపించాలని, ఇందులో ఎలాంటి అలసత్వంచూపించ రాదన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ బాలాజీ నాయక్, డిటిసి వీర్రాజు, జడ్పి సిఈఓ విజయలక్ష్మి, డిపిఓ నాగరాజునాయుడు, డ్వామా పిడి సలీమ్ భాష, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి,పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిసిఓ అరుణకుమారి, డిఎంహెచ్ఓ డా.కె.వెం కటేశ్వర్లు, డీఎస్ఓ శోభారాణి, ఏపిఎంఐపి పిడి రఘునాథరెడ్డి, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి శైలజ, బీసీ కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కుముద, జిఎస్డబ్ల్యూఎస్ జిల్లా అధికారి నాసరరెడ్డి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, ఏపిఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ జిఎం శ్రీనివాస యాదవ్, కలెక్టరేట్ ఏఓ అలెగ్జాండర్, సెక్షన్ సూపరింటెండెంట్లు, ఆయా శాఖలజిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం అవసరం

- ఈనెల 25న జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
- అక్టోబర్ 05 తేదీ మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి, మింగేలా చర్యలు తీసుకోవాలి
- జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్



**అనంతపురం, కలెక్టరేట్ సెప్టెంబర్ 21 మనంన్యూస్:**
పిల్లలకు చదువుతోపాటు మంచి ఆరోగ్యం కూడా చాలా అవసరం అని, విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండడం కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 25న చేపట్టిన జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమమును జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ పేర్కొన్నారు.సోమవారం అనంతపురము కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ నందు ఈ సెప్టెంబర్ నెల 25న జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమం (నేషనల్ డీ వార్మింగ్ డే) నిర్వహణపై సంబంధిత అధికారులతో జేసి సమన్వయ సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంబంధిత బ్యానర్ ను, గోడ పత్రికలన డిఆర్ఓ ఎ.మలోల, డిఎంహెచ్ఓ డా.కె.వెంకటేశ్వర్లు, తదితర అధికారులతో కలిసి జేసీ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసే కార్యక్రమం ముందస్తుగా అందేలా చూడాలని, అలాగే జిల్లాలో ఈనెల 25వ తేదీన అన్ని పాఠశాలలు, ఇంటర్మీడియట్, ఒకేషనల్, అంగన్వాడి, తదితర కేంద్రాల్లో ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలకు భోజనం చేసిన తర్వాత 1-2 సం.లోపు పిల్లలకు చప్పరించే ఆల్బెండజోల్ 400 ఎం.జి మాత్రలో సగం, 2-19 సం.ల లోపు వారికి మింగించాలన్నారు.నులిపురుగుల బారిన పడకుండా శారీరక, మానసిక ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి పెంపొందాలన్నా పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలన్నారు. నులిపురుగులు పిల్లల ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని, దీని వల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని, అంతే కాకుండా రక్తహీనత, ఆకలి లేకపోవడం, అలసట, కడుపునొప్పి, వికారం విరోచనాలు, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు అల్బెండజోల్ మాత్రలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 2 సం.పైన నుండి 19 సంవత్సరాల పిల్లలు, కిశోర బాలలకు 400 ఎం.జి. మాత్రలు, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర అనగా 200 ఎం.జి ట్యాబ్లెట్ భోజనం చేసిన తరువాత చప్పరించి మింగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా పిల్లలు, కిషోర బాలల కడుపులో నులి పురుగులు నిర్మూలించడానికి ఉచితంగా ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల చప్పరించే మాత్రలను సంబంధిత విద్యా సంస్థలకు ముందస్తుగా అందేలా చర్యలు తీసుకావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వ్యాప్తంగా 5,99,852 మంది 1- 19 సం.ల విద్యార్థినీ విద్యార్థులు అంగన్వాడీ, ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, బడి బయటి పిల్లలు, బడి బయట కౌమార దశలో పిల్లలు, ఐటిఐ, పాలిటెక్నిక్, ఒకేషనల్, నర్సింగ్, డిగ్రీ ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థలు, సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలోని వారు అందరికీ ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయాల్సి ఉంటుందని, దానికి అనుగుణంగా ప్రణాళికా బద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా శాఖ అధికారి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, డివిఈఓ, డిఎంహెచ్ఓ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి తదితర సంబంధిత అధికారులను అప్రమత్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని సూచించారు. డిఎంహెచ్ఓ పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ మాత్రలను అన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ అంగన్వాడీ కేంద్రాలకు, ప్రభుత్వ ప్రైవేట్ విద్యా సంస్థలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లు తదితర విద్యా సంస్థలకు ఉచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్య అధికారులు, మండల పరిధిలో మండల విద్యా శాఖాధికారులు, ఆశా, అంగన్వాడీ కార్యకర్తలు పర్యవేక్షించాలని, సంబంధిత శాఖల జిల్లా అధికారులు ఈ కార్యక్రమం పకడ్బందీగా జరిగేలా చూడాలని తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ అందరూ ఎంపిడిఓలకు ఆదేశాలు ఇచ్చి ఈకార్యక్రమఅమలు పర్యవేక్షించాలని ఆదేశించారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం రోజున ఏదేని కారణం చేత డీ-వార్మింగ్ చేయబడని పిల్లలకు మరలా అక్టోబర్ 05న మాప్ అప్ రోజున ఆల్బెండజోల్ మాత్రను చప్పరించి, మింగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను, వైద్యశాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశం నందు జడ్పీ సీఈవో విజయ లక్ష్మీ, డీఈఓ అయూబ్ హుస్సేన్, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖఅధికారిణిసి.సాజిదా బేగం, ఆర్బీఎస్కే ప్రోగ్రాం ఆఫీసర్ డా.విష్ణుమూర్తి, మేనేజర్ రజిత, డివిఈఓ గురవయ్య, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఆర్ఐఓ వెంకట రమణ నాయక్, సంక్షేమ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 976 ప్రజా సమస్యల పరిష్కారంలో 833 పరిష్కరించాం

### ప్రజాసమస్యల పరిష్కారమే మా ధ్యేయం తహసీల్దార్ షర్మిల

**పామిడి, సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** స్థానిక మండల తహసీల్దార్ షర్మిల ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజల నుంచి అందిన 976 అర్జీలని బాధ్యతాయుతంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా 833 పరిష్కరించామని ఆమె అన్నారు,జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశనుసారం సోమవారంనిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండల నలుమూలల నుంచివచ్చిన ప్రజలవినతులను తహసీల్దార్ స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖల అధికారులతో అర్జీలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులనునిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిశీలించి, అర్హత మేరకు పరిష్కారం చూపించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంలో అధికారులు సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని టీడీపీ ప్రభుత్వం అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటి ప్రయోజనాలు అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధచూపాలని సూచించారు.,వివిధ శాఖల మండల అధికారులుపాల్గొన్నారు

# వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి




### పెనుకొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏల సమ్మె

**పెనుకొండ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నుంచి పెనుకొండ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలస్వామి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏ లు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బడుగు, బలహీన వర్గాలకు చెందిన వీఆర్ఏలు ఎన్నో ఏళ్లుగా సేవలందిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిరిగా వీఆర్ఏలను రెగ్యులర్ చేసి పే స్కేల్ అమలు చేయాలని డిమా ండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరికీ వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా న్యాయం చేయా లని, వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పిం చాలని కోరారు. వీఆర్ఏగా పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాల్లో అర్హులైన వారికి కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. వీఆర్ఏలు రీ-సర్వే, ఎన్నికల విధులు, భూమి శిస్తుల వసూళ్ల తదితర విధులతో పాటు కొత్త జిల్లాల ఏర్పాటు అనంతరం కార్యాలయాల్లో వాచ్‌మెన్ విధులు కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. తమపై అదనపు విధుల భారం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నరసప్ప, ఆంజినప్ప, రాజేశ్వరమ్మ, లక్ష్మీకాంతమ్మ, రాధమ్మ, మహిళా సంఘం అధ్యక్షురాలు అంజీనమ్మ, నరసింహులు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబీజేఏ శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### జిల్లా కమిటీలో ధర్మవరం పాత్రికేయులకు పదవులు...






**ధర్మవరం సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఏపీడబ్ల్యూజేఎఫ్ ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఏపీబీజేఏ శ్రీ సత్య సాయి జిల్లా నూతన కార్యవర్గ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర స్థాయి నాయకుల సమక్షంలో, పుట్టపర్తి లోని సాయి ఆరామంలో ఈ ఎన్నికల ప్రక్రియ జరిగింది. ఈ ఎన్నికల కార్యక్రమానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాయలసీమ ఇన్‌ఛార్జ్ జయరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడురేపటి రామాంజనేయులు, అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్ నేతృత్వం వహించారు. ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధర్మవరానికి చెందిన మురళి గౌడ్ (ఐ న్యూస్ రిపోర్టర్), ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా బాబయ్య, ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జర్నలిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యవర్గం కృషి ఎన్నికైన కమిటీ సభ్యులు తెలిపారు. వీరికి ధర్మవరం డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర చౌదరి, ప్రధాన కార్యదర్శి గంటపారనాగరాజు, ఉపాధ్యక్షులు నాగార్జున, ఆంజనేయులు, మంజునాథ్, ప్రచార కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, తదితర సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# పెనుకొండ కొండలో వెలుగు చూసిన ప్రాచీన శాసనం



**పెనుకొండ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** విజయనగర సామ్రాజ్య రెండో రాజధానిగా ఖ్యాతిగాంచిన పెనుకొండ కొండలో కొలువైన శ్రీ నాగలింగేశ్వర స్వామి గుడిలో పెద్ద రాతిగుండుపై గల శాసనాన్ని నాటి ప్రధానమంత్రి అనంతరసు చిక్క ఒడయార్ చెక్కించారని చరిత్రకారుడు మైనాస్వామి చెప్పారు. విశ్వహిందూ పరిషత్ పెనుకొండ ప్రఖండ సభ్యులు కొందరు కొండ ఉత్తర మరియు పడమర వైపు నుంచి కొండను ఎక్కుతుండగా ఒక ప్రాచీన దేవాలయం పాడుబడి ఉండడాన్ని గుర్తించి అందులోని శాసనాన్ని తనకు పంపగా, పరిష్కరించినట్టు సోమవారం నాడు విలేఖరులకు వెల్లడించారు. పెనుకొండ కొండపైకి కాలినడకన వెళ్లే దుర్భేద్యమైన మార్గంలో ఒక శివాలయాన్ని ఒకటో బుక్కరాయల వద్ద ప్రధానమంత్రిగా పనిచేసిన అనంతరసు శకవర్షం 1285 శ్రావణ శుద్ధ పంచమి (ఇంగ్లీష్ తేదీ ప్రకారం సామాన్య శకం 1363 జూలై 16) ఆదివారం నాడు గుడిలో శివలింగ ప్రతిష్ఠ చేసినట్టు శాసనం చెబుతున్నదని ఆయన వివరించారు. 'స్వస్తిశ్రీ శకవరుష 1285'అని మొదలయ్యే ప్రాచీన కన్నడ-తెలుగు శాసనం మంగళ మహాశ్రీ తో ముగుస్తుంది. శివలింగ ప్రతిష్ఠ జరిగిన రోజు నాగ పంచమి. గుడి నిర్మాణంతో పాటు పక్కనే ఒక పుష్కరిణిని కూడా కట్టారు. పుష్కరిణికి నాగుల బావి అని పేరు ఉన్నట్టు స్థానిక కథనం తెలుపుతున్నదని మైనాస్వామి పేర్కొన్నారు. అందుకు నిదర్శనగా 8 మంది నాగ కన్యలు శివుని పూజిస్తున్న శిల్పం గుడిలో ఉందని సభ్యులు తెలిపారు. విజయనగర సామ్రాజ్య తొలి దశకు చెందిన నాగలింగేశ్వర సన్నిధిని సుందరంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర దేవాదాయశాఖ చర్యలు చేపట్టాలని విహెచ్ పి సభ్యులు విజ్ఞప్తి చేశారు. డాక్టర్ నీలిమ, సౌజన్య, యతిరాజ్, భాను, మురళి, రాము తదితరులు సాహస యాత్ర చేసి సరికొత్త మార్గంలో పెనుకొండ కొండపైకి చేరారు.

# ఆలయంలో ప్రత్యేక పూజలు



**బొమ్మనహల్ సెప్టెంబర్ 21 మనంన్యూస్:** మండలం లోని దేవిగిరి, బండూరు గ్రామాల సమీపంలో వెలసిన ఇట్టిన బసవేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వర స్వామి మూలవిరాట్టును వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు వచ్చి స్వామి వారిని దర్శించుకుని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేయించారు. తమ మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదానం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి చర్యలు...బసవేశ్వర స్వామి పేరుతో ఉన్న ఎకరా 50 సెంట్ల భూమిలో 'బసవేశ్వర స్వామి ఉద్యానవనం' ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ వంశీకులు తెలిపారు. ఇందులో నిమ్మ, కొబ్బరి మొక్కలతో పాటు వివిధ రకాల పుష్పించే మొక్కలను నాటుతున్నట్లు పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళాలు అందించి సహకరించాలని వారు కోరారు.

# ఘనంగా ఎల్‌జిబి నగర్ ఆనందఆశ్రమంలో ప్రత్యేక పూజలు

### ముఖ్య అతిథులుగా భూమా నందశ్రమం పిఠాదిపతి శ్రీ డాక్టర్ ధనుంజయ స్వామి



**మడకశిర,సెప్టెంబర్ 21,మనంన్యూస్:** రొద్దంమండలం ఎల్‌జిబి నగర్ లోని ఆనంద ఆశ్రమంలోసోమవారంనిర్వహించిన ప్రత్యేకపూజా కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మడకశిర భూమానంద శ్రమం పిఠాది పథులు, ప్రముఖవాస్తు పండిత్‌డాక్టర్ ధనుంజయస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన భరతనాట్యశీ నృత్యంలో ప్రతిభ కనబరచిన చిన్నారులకు స్వామిజీ చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేసి చిన్నారులను స్వామీజీ నిండు మనసుతో ఆశీర్వదించారు. రొద్దం మండలం ఎల్బిజి నగర్ లోని ఆనంద ఆశ్రమం నిర్వాహకుల ఆహ్వాన మేరకు డాక్టర్ శ్రీ ధనుంజయ స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరైన సందర్భంగా స్వామీజీ చేసిన ఆధ్యాత్మిక సందేశం భక్తులను ఎంతగానో ఆకట్టుకోవడం విశేషం. అనంతరం స్వామీజికి శాలువాకప్పి పూలహారం వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వామిజీ వారసుదారులు రవిచంద్ర,శిష్య బృందం రామాంజినేయులు,ఆనంద ఆశ్రమం నిర్వాహకులు,చిన్నారులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# 16వ జాతీయ వినియోగదారుల సదస్సు విజయవంతం



**పెనుకొండ సెప్టెంబర్ 21 మనంన్యూస్ :** సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా నిర్వహించిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సు విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లైస్ అండ్ కన్స్యూమర్ అఫైర్స్ కమిషనర్ శ్రీ కే. కన్నబాబు, ఐఏఎస్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ జి సురేష్ కుమార్ ను అభినందించారు. సోమవారం విజయవాడ లోని సివిల్ సప్లైస్ రాష్ట్ర కార్యాలయంలో శ్రీ సురేష్ కుమార్, శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులతో కలిసి కమిషనర్ శ్రీ కే. కన్నబాబు, ఐఏఎస్‌ను, అలాగే సివిల్ సప్లైస్ డైరెక్టర్ శ్రీమతి శ్రీవాస్ నూపూర్ అజయ్ కుమార్‌ని కలిసి సదస్సు విజయవంతానికి అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలిపి మెమొంటోను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ కే. కన్నబాబు మాట్లాడుతూ, వినియోగదారుల హక్కులు, ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలు, వినియోగదారుల అవగాహన వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాలను ఒక వేదికపైకి తీసుకువచ్చి త్వరలో ఒక ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. 18 రాష్ట్రాల నుంచి వినియోగదారుల సంఘాల ప్రతినిధుల హాజరుసత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంగా ఈ నెల 12, 13 తేదీలలో నిర్వహించిన 16వ జాతీయ వినియోగదారుల సదస్సును కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ ఆర్గనైజేషన్స్ మరియు కన్స్యూమర్ కోఆర్డినేషన్‌కౌన్సిల్,న్యూఢిల్లీ సంయుక్తంగా నిర్వహించాయి. ఆంధ్రప్రదేశ్ వినియోగదా రుల వ్యవహారాలు, ఫుడ్ అండ్ సివిల్ సప్లైస్ శాఖతో పాటు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సహకారంతో నిర్వహించిన ఈ జాతీయ సదస్సుకు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ జిల్లాల నుంచి మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా 18 రాష్ట్రాలకు చెందిన వినియోగదారుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా ఇంత విస్తృత స్థాయిలో జాతీయ వినియోగదారుల సదస్సు నిర్వహించడం వినియోగదారుల ఉద్యమానికి ఒక ముఖ్యమైన కార్యక్రమంగా నిలిచిందని జ్యూరాజు ప్రతినిధులు తెలిపారు. సదస్సు విజయవంతానికి ప్రభుత్వ శాఖలు, వినియోగదారుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు మరియు వివిధ రాష్ట్రాల నుంచి హాజరైన ప్రతినిధులు అందించిన సహకారానికి చైర్మన్ సురేష్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కమిషనర్ కే. కన్నబాబు, ఐఏఎస్, జ్యూరాజు చైర్మన్ సురేష్ కుమార్‌ను దుశ్శాలువతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా వినియోగదారుల సంఘం ప్రతినిధి మాలపాక భాస్కర్, ధర్మవరం వినియోగదారుల సంఘం అధ్యక్షులు చిన్నతిమి చిన్నప్ప, శ్రీ సత్యసాయి జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు పళ్లెం జనార్దన్, కొత్తచెరువు వినియోగదారుల సంఘం అధ్యక్షులు కేశవ తదితరులు పాల్గొన్నారు.



# కీర్తన గోల్డ్ లోన్స్ బాధితులకు ఊరట

క్షమాపణ చెప్పిన అనుదీప్




**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 21 మనంన్యూస్** : స్థానిక మండల కేంద్రము నందు ఉన్న కీర్తన గోల్డ్ లోన్ ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి అనుదీప్ అవ కతవకలకు సంబంధించి గోల్డ్ లోన్ బాధితులకు ఊరట లభించింది. తాకట్టు పెట్టిన బంగారానికిసంబంధించి అక్రమాలకుపాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొం టున్న అనుదీప్ బంగారాన్ని బాధితులకు అప్పగించడం జరిగింది. గోల్డ్ లోన్ పేరుతోకస్టమర్ల బంగారాన్ని అక్రమంగా తరలించి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై బాధితులు ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పోలీసులు బంగారాన్ని రికవరీ చేసి బాధితులకు అప్ప గించడం జరిగింది. ఈ ఘటనకు సంబంధించి ఆరోపణలు ఎదుర్కొంటున్న అనుదీప్ బంగారాన్ని బాధితులకు అప్పగించినట్లు అనుదీప్ తెలిపారు. ఈ వ్యవహారంపై పోలీసులు విచారణ చేపట్టి వాస్తవాలను తీసుకురావడం జరిగింది. బాధితులకు అనుదీప్ క్షమాపణ చెప్పడం జరిగింది. ఈ కేసును ప్రత్యేక చొరవ చూపి బాధితులకు అండగా నిలిచిన సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, రామగిరి సర్కిల్ సిఐ మహమ్మద్ అలీ, ఎస్ఐ సత్యనారాయణ కు బాధితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఐ కరువు దీక్ష

**ఆత్మకూరు సెప్టెంబర్ 21మనంన్యూస్** : మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు సోమవారం కరువు దీక్ష కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి అతిథిగా రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి మేకల రమేష్ హాజరయ్యారు ఈ సందర్భంగా నాయకుల మేకల రమేష్ బండారు శివ మాట్లాడుతూ వర్షాలు రాకపోవడంతో జిల్లాలో ప్రజలు కరువుతో అల్లాడుతున్నారన్నారు రైతులు పంటలు నష్టపోయి లబోదిబోమంటున్నారని తెలిపారు రైతులు ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు కరువు దీక్ష ఇంకా రెండు రోజులు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కవులు రైతుల సంఘం కార్యదర్శి నీళ్లపాల రామకృష్ణ ఆత్మకూరు మండల కార్యదర్శి శివ రాప్తాడు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు రాకెట్ల రాము రైతు సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు మహిళా సంఘం నాయకురాలు నల్లమ్మ లక్ష్మీదేవి ప్రమీల ఉమాదేవి నాగరాజు నాయక్ ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు



# రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు

## ఉలవ విత్తనాలు పంపిణీ



**హిందూపురం సెప్టెంబర్ 21 (మనంన్యూస్)** : హిందూపురం మండలం నందు 12 రైతు సేవా కేంద్రాలలో రేపటి నుంచి 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాల కింద ఉలవ విత్తనాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఏ ఓ సురేంద్ర నాయక్ పేర్కొన్నారు.మండలానికి 300 క్వింటాళ్లు అన్ని రైతు సేవ కేంద్రాల్లో నిల్వ ఉంచడం జరిగింది . ఈ సం వత్సరంసకాలంలో వర్షాలు పడకపో వడం వలన చాలామంది రైతులు పంటలు వేసుకోలేకపోవడం జరిగింది. గత రెండు రోజుల నుండి వర్షపాతం నమోదు అవుతున్న దృష్ట్యా పంట సాగు చేయని రైతు సోదరులు మీ సంబంధిత ప్రతి సేవా కేంద్రంలో పట్టాదారు పాసుబుక్కు ఆధార్ కార్డు మరియు ఫోన్ తీసుకెళ్లి ఉలవ విత్తనాలు వెంటనే తీసుకోవాలని తెలియజేశారు. తప్పనిసరిగా వారి భూమిలో వేసుకొని వాటిని ఈ పంట నమోదు చేయించుకోవాలని రైతు సోదరులకు కోరారు.

# లింగదహాల్‌లో సంచార వైద్యశిబిరం


**బొమ్మనహాల్ సెప్టెంబర్ 21 మనం న్యూస్** : మండలం లోని శ్రీధరగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని లింగదహాల్ గ్రామంలో సోమ వారం చంద్రన్న సంచార వైద్యశాల కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యుడు డాక్టర్ కుమార్‌రాజా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులకు పలు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ కుమార్‌రాజా మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సంచార వైద్యశాల సేవలను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, చిన్నారుల ఎదుగుదలలోపాలను తొలి



దశలోనేగుర్తించి తగిన చికిత్స పొందాలని తెలి పారు. పక్షవాతం, గుండెజబ్బులు వంటి సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.పాన్, గుట్కా, బీడీ, సిగరెట్ తదితర పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని, మద్యం వంటి మత్తు పానీయాలను సేవించరాదని సూచించారు. ప్రతిరోజూ కొంత సమయం నడక, శారీరక శ్రమకు కేటాయించాలని, చిరుధాన్యాలు, కూరగాయలు, పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో ఆరోగ్య విద్యావేత్త రుక్మిణి, ఆరోగ్య కార్యకర్తలు వెంకటరమణ, ఎర్రమ్మ, సంచార వైద్యశాల సిబ్బంది పక్రుద్దీన్, ఆశా కార్యకర్తలు గంగమ్మ, మంజుల, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# రుణం తీసుకున్నా...నగదు కోసం నిరీక్షణ...!

- నగదు బదిలీ విధానంపై అనుమానాలు - ముత్తూట్ ఫైనాన్స్‌పై విచారణ జరపాలి - ఖాతాదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ ఏఐవైఎఫ్ ఆరోపణ




**రాయదుర్గం, సెప్టెంబరు 21 మనంన్యూస్:** రాయదుర్గంలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో బంగారు రుణాల ఖాతాదారులకు నగదు బదిలీ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దీనిపై భారతీయ రిజర్వు బ్యాంకు అధికారులు వెంటనే విచారణ చేపట్టాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కావలి కోట్రేష్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం విలేకరుల తో ఆయన మాట్లాడుతూ.. ఆర్థిక ఇబ్బందులతో బంగారం తాకట్టు పెట్టి రుణం పొందేందుకు వచ్చే ఖాతాదారులకు, ఇతర బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నప్పటికీ నిర్దిష్ట ఆన్‌లైన్ చెల్లింపు విధానం ద్వారా నగదు బదిలీ చేస్తున్నారని ఆరోపించారు. దీనివల్ల ఖాతాదారులు నగదు పొందడంలో జాప్యం, ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని తెలిపారు.ఈ నెల 18న 4.50 తులాల బంగారంపై రూ.4.50 లక్షల రుణం తీసుకున్న ఓ ఖాతాదారుడికి సంబంధించిన నగదు బదిలీలో సమస్య తలెత్తిందని పేర్కొన్నారు. లావాదేవీ పరిమితి, నగదు జమ వివరాలను ముందుగా స్పష్టంగా తెలియజేయకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయని ఆరోపించారు. సమస్య పరి ష్కారానికిపలుమార్లు కార్యాలయాన్ని సంప్రదించిన అనంతరం నగదు జమ చేశారని తెలిపారు.గత ఐదు నెలలుగా పలువురు ఖాతాదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆరోపిం చారు. ఈ విధానం వెనుక సంస్థ లక్ష్యాలు లేదా ఇతర కారణాలు ఉన్నాయా అనే విషయంపై అధికారులు విచారణ జరపాలని కోరారు.ఈ మేరకు ఏఐవైఎఫ్ డిమాండ్లు ఇలా...ఖాతాదా రులకు ఇబ్బందులు కలిగించే చెల్లింపు విధానాన్ని సమీక్షించాలి.ఖాతాదారులు కోరిన బ్యాంకు ఖాతాల్లోకే నేరుగా నగదు బదిలీ చేసేలా చర్యలు తీసుకోవాలి.ప్రైవేటు ఆర్థిక సంస్థల నగదు లావాదేవీలపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలి.నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే సంబంధిత సంస్థలపై చర్యలు తీసుకోవాలి. ఖాతాదారులకు నగదు బదిలీ విధానంపై పూర్తి వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, సమ స్యలపై అధికారులు స్పందించాలని కావలి కోట్రేష్ కోరారు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.



# అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. వెంకటరమణ బాబు డిమాండ్

**రాయదుర్గం,సెప్టెంబరు 21 మనం న్యూస్:** అనంతపురం జిల్లాను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. వెంకటరమణ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షా శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. దీక్షలో పాల్గొన్న నాయకులు, రైతులకు తన సం పూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులతో రైతాంగం తీవ్రంగా నష్టపో యిందన్నారు. పంటలు దెబ్బతినడంతో రైతులు పెట్టుబడులు సైతం కోల్పోయి అప్పుల భారంలో కూరుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే పరిస్థితులను అంచనా వేసి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించడంతో పాటు రైతులకు తగిన సహాయక ప్యాకేజీ అందించ చాలని



కోరారు.రైతుల సమస్యల పరిష్కారం కోసం భారత కమ్యూనిస్టుపార్టీచేపట్టిన పోరాటం న్యాయమైనదని పేర్కొన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు తమ పార్టీ తరఫున కూడా పోరాటానికి మద్దతుగా నిలుస్తామనిడాక్టర్ వెంకటరమణ బాబు తెలిపారు.

# టపాసుల తాత్కాలిక లైసెన్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**రాయదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్** : జిల్లా కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారి(కళ్యాణదుర్గం)వారి ఆదేశాల మేరకు మండలం లో దీపావళి పండుగ సందర్భంగా టపాసుల విక్రయానికి తాత్కాలిక లైసెన్సులు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల రెవెన్యూ అధికారి సూర్య ప్రతాప్ ఓ ప్రకటన ద్వారా తెలిపారు. నవంబర్ 8న దీపావళి పండుగను పురస్కరించుకుని రెవిన్యూ డివిజన్ అధికారి (కళ్యాణదుర్గం )టపాసుల విక్రయానికి తాత్కాలిక లైసెన్సులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు.తాత్కాలిక లైసెన్సుల కోసం దరఖాస్తుదారులు నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు నమూనా సంబంధిత అధికా రిక అంతర్జాల వేదికలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు టపాసుల విక్రయ స్థల వివరాలు, ఐదు పాస్‌పోర్టు పరిమాణపు ఛాయాచిత్రాలు, రూ.500 చలానా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను సెప్టెంబరు 24 నుంచి అక్టోబరు 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లో సమర్పించాలని సూచించారు. దరఖాస్తులను కార్యాలయ పనివేళల్లో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్వీకరిస్తా మనితెలిపారు.విక్రయదారులు వస్తు సేవల పన్ను, అగ్నిమాపక శాఖ అనుమతి పత్రం సమర్పించిన వారికి మాత్రమే లైసెన్సులు మంజూరు చేస్తా మని అధికా రులు స్పష్టం చేశారు. ప్రస్తుత సంవత్సరానికి దరఖాస్తు చేసుకుని లైసెన్సులు పొందిన వారికి మాత్రమే టపాసుల విక్రయానికి అనుమతి ఉం టుందని, గతంలో పొందిన లైసెన్సులు చెల్లుబాటు కావని తెలిపారు.అలాగే అక్టోబరు 7వ తేదీ సాయంత్రం 5 గంటల తర్వాత అందిన దరఖాస్తులను స్వీకరించబో మని పేర్కొన్నారు. జాతీయ హరిత న్యాయస్థానం ఆదేశాల మేరకు పచ్చని టపాసులవినియోగానికి మాత్రమేఅనుమతిఉంటుందనిఅధికారులు తెలిపారు.

## అనంతపురంజిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాల్సిందే

**నష్టపోయిన రైతులను కూలీలను తక్షణమే ఆదుకోవాలి...**
**మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్..**
**ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప్ప యాదవ్..**



**శింగనమల సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ అద్వర్యంలోకరువుదీక్షలుశింగనమలతహశీల్దార్ కార్యాలయం దగ్గర సోమవారం సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్ అధ్యక్షతనప్రారంభమయ్యాయిదీక్షలకుమద్ధతుగావైస్సార్ సీపీశింగనమలని యోజకవర్గసమన్వయకర్త డాక్టర్ సాకేశైలాజనాథ్,వైస్సార్ సిపిరాష్టరైతు విబాగం రాష్ట్రఅద్యక్షులు తరిమెలవంశీగోకుల్ రెడ్డిగారు,వైస్సార్ సిపి రాష్టరైతువిభాగం రాష్ట్ర కార్యదర్శిబోమ్మనశ్రీరామ్ రెడ్డి,సీపీఐరైతుసంఘముజిల్లాఅద్యక్షులుడి.చిన్నప్పయాదవ్ ముఖ్యఅథితులుగాపాల్గొని ప్రసంగించారు.జిల్లావ్యాప్తంగారైతు పరిస్థితులపై ఎండిపోతున్న పంటపోలాలనుబోరుబావులనుప్రత్యక్షంగాచూశాం, రైతులందరుకన్నిటిపర్యం తమవుతున్నారు. వేసినపంటలుచేతికోచ్చేపరిస్థితిలేదు. పండ్లతోటలుకాయగూరలపంటలు కూడఅనావృష్టికీగురై బోరుబావుల్లో నీరు అడుగంటి పోవడంతో రైతులనుఅదుకోవాలనేతపనఅరాటం తప్పవేరేఅలోచనేలేదు. తక్షణమేశింగనమలని యోజకవర్గం లోని అన్నిమండలాలతోపాటుజిల్లాలోని 31మండలాలను కరువుమండలాలుగాప్రకటించాలని డిమాండ్ చేశారు. కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనంతపురం జిల్లా రైతంగాన్ని, ప్రజలను ఆదుకోవాలి. కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులను రద్దు చేయాలి గ్రామీణ ప్రాంతాల్లో అవసరం ఉన్న ప్రతి గ్రామంలోనూ ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించాలి. పశువులకు పశుగ్రాసం అందించేందుకు ప్రత్యేకంద్రాలను ఏర్పాటు చేయాలి కరువు రైతులకు అన్ని రకాల బ్యాంకు రుణాలను రద్దు చేయాలి గ్రామీణ ప్రాంత కూలీలకు ఎలాంటి షరతులు లేకుండా ఉపాధి హామీ పనులను కల్పించాలి గ్రామీణ ప్రాంతాల్లో చిన్న సన్నగా రైతులకు కూలీలకు కరువు పెన్షన్లు ఇవ్వాలి పంట నష్టపరిహారం ఇవ్వడంతో పాటు పంటల బీమాను అమలు చేయాలి అన్ని చెరువులకు నీళ్లు ఇవ్వాలి రైతులను అన్ని వర్గాల వారిని ఆదుకోవాలి ఈకార్యక్రమములో సీపీఐమండల సహాయ కార్యదర్శి,చికెన్ బాషా, నారప్ప, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుమునిస్వామి, రామసుబ్బారెడ్డి,వైస్సార్ సిపినాయకులు,బండ్లపల్లిప్రతాప్ మధురెడ్డి, ఎన్.వి,నారాయణ, చక్రపాణిరెడ్డి, దాసరి వెంకటరమణ,బాస్కర్ రెడ్డి,రామక్రిష్ణారెడ్డి, వెంకటనారాయణ,గోపాల్ ,రామక్రిష్ణానాయక్,వెంకటరాముడుతదితరులుపాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం..ఎమ్మెల్యే అమిలినేని





**మాజీ డీలర్, పార్టీ కార్యకర్తకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే**

**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్** సమస్యలతో ప్రజలు నిత్యం కార్యాలయాల చుట్టు తిరగకుండా ఎప్పటికప్పుడు వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. సోమవారం కంబదూరు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు స్థానిక నాయకులతో కలసి ప్రజాధర్బార్ నిర్వహించారు.ఈ సందర్బంగా స్థానికంగా ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపించారు.పూర్తి వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పశువులు, గొర్రెలు, మేకలకు మేత ఆహారం కొరత ఏర్పడే అవకాశం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దీనిపై చర్చించనున్నారని పేర్కొన్నారు.ముస్లిం సోదరులకు సంబంధించి షాధికానకు స్థలం కేటాయించాలని కోరగా వెంటనే తహసీల్దార్ తో మాట్లాడి కేటాయించాలని తెలిపారు.మంద గ్రామానికి చెందిన మాజీ డీలర్ ఫేరాలాసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకుని 15,000 రూపాయలు, ఎస్ మాబు పీరా కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు అని తెలుసుకుని వారికి 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

## ఆర్థిక సమస్యలతో రైతు ఆత్మహత్య



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** మండల పరిధిలోని దాసంపల్లి గ్రామానికి చెందిన రైతు శ్రీనివాస్‌రెడ్డి (46) తన ఇంట్లో ఉరేసుకుని మృతి చెందిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది కుటుంబ సభ్యుల పోలీసులు తెలిపిన మేరకు పంటలు పండించి గిట్టుబాటు ధరలు రాక ఆర్థిక ఇబ్బందుల కారణంగానే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండవచ్చు అన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ సత్యసాయి జిల్లాలో అంగన్‌వాడీ ఉత్సవాలకు శ్రీకారం

**–ఈ నెల 25 నుంచి అక్టోబర్ 7 వరకు 13 రోజుల పాటు వేడుకలు**
**–ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ఈ నెల 25వ తేదీ నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఈ ఉత్సవాలకు సంబంధించిన ముందస్తు ప్రచార పోస్టర్లను సోమవారం పుట్టపర్తి రెవెన్యూ భవన్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాల్‌లో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రమీలతో కలిసి ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న ఆరోగ్య సేవలు, పౌష్టికాహారం, ముందస్తు ప్రాథమిక విద్యపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించడమే అంగన్‌వాడీ ఉత్సవాల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. పోషకాహార లోపం లేని సమాజ నిర్మాణానికి పౌష్టికాహారం ఎంత కీలకమో ప్రజలకు వివరించనున్నారు.
13 రోజుల పాటు సందడిజిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 13 రోజుల పాటు ఆటపాటలు, ఆరోగ్య తనిఖీలు, పౌష్టికాహార ప్రదర్శనలు, గర్భిణులకు సీమంతాలు తదితర సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించనున్నారు.సమన్వయంతో విజయవంతం చేయాలిఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలందరూ అవగాహన కార్యక్రమాలు, ఉత్సవాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మన అంగన్వాడీ మన బాధ్యత

**బాలల ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడమే లక్ష్యం**
**అడిషనల్ సిడిపిఓ రెడ్డి రమణమ్మ**



**ఓబులదేవర చెరువు సెప్టెంబర్ 21 మనం న్యూస్:** చిన్నారులు, గర్భిణీలు, బాలింతల్లో పోషకాహార లోపాన్ని నివారించడంతో పాటు ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏడాది నిర్వహించే పోషణ్ మాసం కార్యక్రమం సోమవారం ఓబులదేవర చెరువు మండల కేంద్రంలోని ఆర్డిటి స్కూల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ సిడిపిఓ రెడ్డి రమణమ్మ మాట్లాడుతూ మన అంగన్వాడీ మన బాధ్యత అనే భావనతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రజల్లో పోషణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది అని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులకు ప్రాథమిక విద్య, పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ వంటి సేవలను అందించే కీలక కేంద్రాలుగా ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, ఆరేళ్లలోపు చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.పిల్లలకు సమతుల ఆహారం అందించడం, స్థానికంగా లభించే పోషక విలువలున్న ఆహార పదార్థాలను వినియోగించడం, పరిశుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించడం వంటి అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.పోషణ్ మాసం సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు గ్రామాల్లో అవగాహన ర్యాలీలు, సమావేశాలు, పోషకాహార ప్రదర్శనలు, తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలి అని అన్నారు.పిల్లల బరువు, ఎదుగుదలపై పర్యవేక్షణతో పాటు పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి అవసరమైన వైద్య సేవలకు అనుసంధానం చేయాలని ఆరోగ్యవంతమైన బాల్యం -- బలమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు, మహిళలలో రక్తహీనత కారణంగా చిన్నారుల పౌష్టికాహారం లోపాన్ని అధిగమించేందుకు గర్భిణీలకు బాలింతలకు ఏ సమయంలో ఎలాంటి ఆహారం తీసుకోవాలో సంపూర్ణ అవగాహన కల్పించారు ,అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, పిల్లల ఆరోగ్యం, పోషణ విషయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ్ కుమారి ,జయమ్మ., ఆశీర్వాదమ్మ. కళావతి. అఖిల. భారతి. విజయమ్మ. శ్యామల. లక్ష్మీనరసమ్మ అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గురజాడ సేవలు తెలుగు సాహిత్యానికి చిరస్మరణీయం

**–సామాజిక చైతన్యానికి అక్షరరూపం ఇచ్చిన మహనీయుడు గురజాడ అప్పారావు**
**– ఎంపీడీవో కమలాబాయి**



**గోరంట్ల సెప్టెంబర్ 21 మనం న్యూస్:** "దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్" అంటూ సమాజానికి కొత్త ఆలోచనను అందించిన మహాకవి గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు చిరస్మరణీయమని గోరంట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కమలాబాయి కొనియాడారు.
గురజాడ అప్పారావు జయంతిని పురస్కరించుకుని సోమవారం గోరంట్ల మండల పరిషత్ కార్యాలయంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఎంపీడీవో కమలాబాయి మాట్లాడుతూ తెలుగు భాష, సాహిత్య రంగాలకు గురజాడ అప్పారావు అందించిన సేవలు విశిష్టమైనవని తెలిపారు. తన రచనల ద్వారా సమాజంలోని రుగ్మతలను ఎత్తిచూపడంతో పాటు ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని కల్పించేందుకు ఆయన విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన రచించిన 'కన్యాశుల్కం' తెలుగు సాహిత్యంలో ప్రముఖ రచనగా నిలిచిందని తెలిపారు. గురజాడ రచనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, జూనియర్ సహాయకులు సతీష్ కుమార్, లక్ష్మీప్రియ, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ మోహన్, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవయుగ వైతాళికుడు గురజాడ మన వెలుగు జాడ

**–ఘనంగా గురుజాడ జయంతి వేడుకలు.**

**కుందుర్పి ,సెప్టెంబర్ 21 (మనం న్యూస్):.** నవయుగ వైతాళికుడు గురజాడ అప్పారావు మన వెలుగు అని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్ప పేర్కొన్నారు. సోమవారం మహాకవి గురజాడ వెంకట అప్పారావు వారి జయంతి కార్యక్రమాన్ని మండల పరిధిలోని అపిలేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఘనంగా నిర్వహించారు. తొలుత గురుజాడ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, పూలమాలలు వేసి, పూజలు చేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయులు బి.సి.తిమ్మప్ప మాట్లాడుతూ. ఆనాటి సమాజ చైతన్యం కోసం, సాంఘిక దురాచారాలను రూపుమాపడం కోసం తన రచనల ద్వారా అహర్నిశలు కృషి చేసిన నవయుగ వైతాళికుడు గురజాడ వెంకట అప్పారావు అని,ఆయన సమాజానికి చేరవేసిన సేవలును ఎన్నటికి మరువలేనివి కొనియాడారు.ఆయన రచించిన 'కన్యాశుల్కం' నాటకం మహిళా చైతన్యానికి ప్రతీక అని, అందులోని పాత్రలు నేటికీ గుర్తుండిపోతాయని తెలిపారు. పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, కన్యక, లవణరాజుల కథ, దిద్దుబాటు, మాటిల్డా, గాజుల సవ్వడి, పెద్ద మసీదు వంటి కథానికలు, 'దేశమంటే మట్టి కాదోయ్'దేశమంటే మనుష్యులే అనే దేశభక్తి గేయం నేటికీ సమాజానికి దివిటీలా పనిచేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. తద్వారా స్వంత లాభం కొంత మానుకో ఇతరుకు సేవా సహాయపడగలవోయె అన్న నినాదంతో సేవా, మానవ దృక్పథంతో ముందుకు పయనించన , గొప్ప రచయిత గురుజాడ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మన్న, పరమేశ్వర్లు, శివప్రసాద్, అనసూయమ్మ, సుగుణ, రేణుకమ్మ, జయశ్రీ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యం

-సమష్టి కృషితో అన్ని స్థానాల్లో గెలిపించాలి..
-అభ్యర్థుల ఎంపికలో అధిష్ఠానం నిర్ణయమే తుది నిర్ణయం
---పుట్టపర్తికి భారీ పెట్టుబడులు.. రూ.2,202 కోట్లతో అభివృద్ధి పనులు



**పుట్టపర్తి, సెప్టెంబర్ 21మనం న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని టీడీపీ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు, జోనల్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మామిళ్లకుంట క్రాస్‌లోని ఎస్‌జీ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యాచరణ, అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీల సమన్వయం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను అన్ని స్థానాల్లో గెలిపించేందుకు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో వ్యక్తిగత అభిప్రాయాల కంటే పార్టీ అధిష్ఠానం నిర్ణయానికే ప్రాధాన్యం ఉంటుందని, అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఉద్దేశించి 'గొడ్డలి పార్టీ'గా పేర్కొంటూ ఆ పార్టీకి చోటు లేకుండా కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ చేస్తున్న డీఎస్సీ ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టాలని సూచించారు. డీఎస్సీ నియామక ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం, అధికారులు ఇప్పటికే పలు అంశాలపై స్పష్టత ఇచ్చారని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. పుట్టపర్తి ప్రాంతానికి రానున్న భారీ పెట్టుబడులు, పారిశ్రామిక, రక్షణ రంగ ప్రాజెక్టులు భవిష్యత్తులో ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. గత రెండేళ్లలో పుట్టపర్తి ప్రాంతానికి సుమారు రూ.70 వేల కోట్ల పెట్టుబడులు వచ్చేలా కృషి జరుగుతోందని, నియోజకవర్గంలో రూ.2,202 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నామని వివరించారు. నియోజకవర్గంలోని 193 చెరువులకు నీటిని అందించడంతో పాటు రెండు రిజర్వాయర్ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని, ఈ ప్రాజెక్టుకు రూ.720 కోట్ల వ్యయం కానుండగా ఇప్పటికే సుమారు రూ.320 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. పుట్టపర్తి మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.20 కోట్లు, తాగునీటి సమస్య పరిష్కారానికి మరో రూ.7 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో రూ.136 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే ప్రాజెక్టును చేపట్టామని తెలిపారు.

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, విద్య, పారిశ్రామిక పెట్టుబడులు, మౌలిక వసతుల రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని నాయకులు అన్నారు. పుట్టపర్తిని రాష్ట్రానికే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ పాలనలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి విమర్శించారు. 193 చెరువులను నింపుతామని గతంలో హామీలు ఇచ్చినా అందుకు అవసరమైన నిధులను తీసుకురాలేదని పేర్కొన్నారు. టీడీపీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే పుట్టపర్తి నియోజకవర్గానికి పెద్ద ఎత్తున అభివృద్ధి, పెట్టుబడులు సాధ్యమవుతున్నాయని అన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీకి అత్యంత కీలకమని, ప్రతి గ్రామం, ప్రతి వార్డు స్థాయిలో సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, మండల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు, గ్రామ కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక సంస్థల ఎన్నికల ఆశావహులు తదితరులు పాల్గొన్నారు.

## పోషణ వల్లనే తల్లి బిడ్డల భవిత



**శింగనమల, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** మంచి పోషక ఆహారం వల్లనే తల్లి బిడ్డల ఆరోగ్యకరమైన సాధ్యమని ఐసిడిఎస్ సిడిపిఓ సింగనమల ప్రాజెక్టు సిడిపిఓ చల్ల లలితమ్మ తెలిపారు. సోమవారం సింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం తాండా లోని అంగన్వాడీ కేంద్రంలో సోమవారం సాయంత్రం జాతీయ పోషణ మాసోత్సవ అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చల్ల లలితమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పౌష్టిక ఆహారం ద్వారా కలిగే ప్రయోజనాలను గర్భిణీలకు, పిల్లల తల్లులకు, బాలింతలకు మరియు కిషోర్ బాలికలకు సిడిపిఓ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో వైవిధ్యభరిత పోషక ఆహార ప్రదర్శన ఏర్పాటుచేసి తద్వారా తల్లులకు గర్భిణీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సమాచార శాఖ ఫక్రుద్దీన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ కల్పనా అంగన్వాడి టీచర్లు జయలక్ష్మి లక్ష్మీదేవి రోగెమ్మ, నాయకులు సుదర్శన్ నాయక్ లక్ష్మణ్ నాయక్, ప్రధాన ఉపాధ్యాయురాలు మహేంద్ర మణి , హెల్త్ ఎడ్యుకేటర్ రామాంజనేయులు తాండ కాలనీవాసులు మరియు ఐసిడిఎస్ లబ్ధిదారులు పాల్గొనటం జరిగింది.

## దుర్గం రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దులో 10 వేల తాటి విత్తనాలు నాటిన ఫారెస్ట్ అధికారులు

**నార్పల, సెప్టెంబర్ 21: మనం న్యూస్**



అంతరించిపోతున్న తాటి చెట్లను సంరక్షించాలనే ఉద్దేశంతో ఉమ్మడి అనంతపురం, సత్యసాయి జిల్లాల్లోని రిజర్వ్ ఫారెస్ట్‌ల సరిహద్దుల్లో ప్రతి మూడు మీటర్లకు ఒక తాటి విత్తనం చొప్పున నాటే కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని అటవీ శాఖ అధికారులు తెలిపారు. డీఎఫ్ఓ చక్రపాణి ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం రేంజ్ పరిధిలోని దుర్గం బీట్‌లో రిజర్వ్ ఫారెస్ట్ సరిహద్దుల వెంబడి 10వేల తాటి విత్తనాలను కూలీల సహాయంతో నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ శివరాం, ఎఫ్‌బీఓ మారెప్ప, వన సంరక్షణ సమితి చైర్మన్ కె. ఓబులయ్య, అటవీ సిబ్బంది, కూలీలు, గ్రామస్తులు పాల్గొని తాటి విత్తనాలను నాటారు. తాటి చెట్లు పర్యావరణ పరిరక్షణలో ఎంతో ముఖ్యమైనవని, భవిష్యత్ తరాలకు తాటి వనరులను అందుబాటులో ఉంచేందుకు వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. అంతరించిపోతున్న తాటి చెట్లను కాపాడేందుకు ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని ముందుండి నడిపిస్తున్న డీఎఫ్ఓ చక్రపాణి గారికి అటవీ శాఖ సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు. దుర్గం బీట్ చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అడవులను, ముఖ్యంగా తాటి చెట్లను సంరక్షించాలని, అడవుల్లోని చెట్లను నరికివేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అటవీ శాఖ అధికారులు కోరారు. అడవిని కాపాడుదాం తాటి చెట్లను రక్షిద్దాం భావితరాలకు పచ్చని భవిష్యత్తును అందిద్దాంఅని పిలుపునిచ్చారు.

## పెరవలి నుంచి భారీగా బీజేపీలోకి చేరికలు....

**పి. రామాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో 20 ఎస్సీ కుటుంబాలు పార్టీలో చేరినారు**

**శింగనమల సెప్టెంబర్ 21 మనం న్యూస్**

శింగనమల మండలంలోని పెరవలి గ్రామంలో భారతీయ జనతా పార్టీకి భారీగా మద్దతు లభించింది. గ్రామానికి చెందిన సుమారు 50 ఎస్సీ కుటుంబాలు బీజేపీలో చేరాయి. సోమవారం శింగనమలలోని ఆత్మారామాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా ఇంచార్జి పి. రామాంజనేయ ప్రసాద్ ఆధ్వర్యంలో పెరవలి గ్రామస్తులు బీజేపీ కండువాలు కప్పుకుని పార్టీలోకి చేరారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎస్సీ వర్గాల విద్యా, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెరగడంతో పెరవలి గ్రామానికి చెందిన కుటుంబాలు బీజేపీలో చేరేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు. అనంతరం పెరవలి గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులకు బీజేపీ నాయకులు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు దుద్దకుంట వెంకటేష్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోట సూర్యప్రకాశ్ రెడ్డి, అనంతపురం జిల్లా ఎస్సీ మోర్చా ఇన్‌చార్జి ఏనుముల రామకృష్ణ, బీజేపీ ఎస్సీ మోర్చా స్టేట్ సోషల్ మీడియా కో-కన్వీనర్ జయరాం , కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు దామోదర్, బీజేపీ శింగనమల మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల శ్రీనివాసులు, బీజేపీ నాయకులు, బుక్కరాయసముద్రం మాజీ సర్పంచ్ అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పెరవలి గ్రామానికి చెందిన పలువురు కుటుంబ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మునగాకు బొకేలతో పోషణ్ మాహ్ అవగాహన

**-మునగాకు బొకేలతో పోషణ్ మాహ్ అవగాహన...పూల బొకేలకు బదులు పోషక విలువలున్న మునగాకు బొకేలు**
**-రక్తహీనత నివారణకు మునగాకు వినియోగంపై జిల్లా యంత్రాంగం వినూత్న ప్రచారం**




**పుట్టపర్తి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో సెప్టెంబర్ నెలలో నిర్వహిస్తున్న 'పోషణ్ మాహ్' వేడుకలు వినూత్న కార్యక్రమాలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం పుట్టపర్తి పట్టణంలోని రెవెన్యూ భవన్‌లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక హాలులో జిల్లా యంత్రాంగం ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. నేటి సమాజంలో క్రమంగా మరుగునపడుతున్న సాంప్రదాయ పోషకాహారమైన మునగాకు విశిష్టతను చాటిచెప్పేందుకు సాధారణ పూల బొకేలకు బదులుగా మునగాకు బొకేలను రూపొందించి ప్రజాప్రతినిధులు, ప్రజలకు అందజేశారు. రక్తహీనత నివారణకు మునగాకు మహిళలు, కౌమారదశ బాలికలు, చిన్నారుల్లో రక్తహీనత సమస్యను తగ్గించడంలో పోషకాహారం కీలకమని అధికారులు తెలిపారు. మునగాకులో ఐరన్, కాల్షియం, విటమిన్-ఎ, విటమిన్-సి తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయని, దీనిని సమతుల ఆహారంలో భాగంగా తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు.

**ఇంటి ఆవరణలోనే లభించే పోషకాహారం**

సులభంగా లభించే మునగాకును ప్రతి ఒక్కరూ తమ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, బాలింతలు, కౌమారదశ బాలికలకు పోషకాహార ప్రాధాన్యతపై కుటుంబ స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

**అంగన్‌వాడీల ద్వారా విస్తృత అవగాహన**

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మునగాకు, ఇతర ఆకుకూరల వినియోగం, వాటి పోషక విలువలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులు సూచించారు. స్థానికంగా సులభంగా లభించే పోషకాహార పదార్థాలను వినియోగించేలా ప్రజలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, ఆర్డీఓ, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని కరువు మండలంగా గుర్తించండి

**సిపిఐ ధర్నా కు వైసిపి సంఘీభావం**

**కుందుర్పి సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** జిల్లాలోను యల్పివో కారణంగా వర్షపడక పంటలు అధిక శాతం సాగుకు నోచుకోలేక, సాగుచేసిన పంటలు వర్షంజాడలు లేక ఎండిపోవడం, భూగర్భ జలాలు అడుగంటి పోగా తాగునీరు ,సాగునీరు లేక జిల్లాలో కరువు కరాళ నృత్యం చేస్తున్న తరుణంలో ప్రభుత్వాలకు ,పాలకులకు కు కనిపించడం లేదాని సిపిఐ నాయకులు ధ్వజమెత్తారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కరువు దీక్ష కార్యక్రమంకు వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు. డిమాండ్లతో కూడిన పత్రాన్ని తాసిల్దార్ ఓబులేష్ వారు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తాలూకా సమితి సభ్యులు బొమ్మన్న, ప్రకాష్, ఈరన్న సీనప్ప నాయకులు కిష్టప్ప, సావన్, చౌడప్ప, ఓబులేసు, జయ రాములు తదితరులు పాల్గొన్నారు.



## అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

**సిపిఐ నియోజకవర్గ నాయకులు**



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్** కరువును జాతీయ విపత్తుగా ప్రకటించి, చిన్న కారు రైతులకు, వ్యవసాయ కూలీలకు కరువు పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ పట్టణ కార్యదర్శి ఓంకార్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో కరువును జాతీయ విపత్తుగా గుర్తించి, అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు కరువు దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు కరువు పరిస్థితులను పట్టించుకోకపోవడం దురదృష్టం అన్నారు. కరువును జాతీయ విపత్తుగా ప్రకటించడంతోపాటు, రైతులకు, వ్యవసాయ కూలీలకు కరువు పెన్షన్లు మంజూరు చేయాలని, రైతుల అన్ని రకాల బ్యాంకు రుణాలు రద్దు చేయాలని, పశువులకు పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, పంట నష్ట పరిహారం ఇవ్వడంతో పాటు పంటలు బీమా అమలు చేయాలని, విద్యార్థుల అన్ని రకాల ఫీజులు రద్దు చేయాలని, కూలీలకు షరతులు లేకుండా ఉపాధి హామీ పని కల్పించాలని, అన్ని గ్రామాలకు ఉచిత త్రాగునీటి సౌకర్యం అందించాలని, వారు డిమాండ్ చేశారు. కళ్యాణ దుర్గం రూరల్ మండల సహాయ కార్యదర్శులు వెంకటేశులు, శ్రీనివాస్ నాయక్ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీదేవి నియోజకవర్గ సమితి సభ్యులు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

---రైతులను ఆదుకోవాలి..ప్రభుత్వానికి సీపీఐ నాయకుల డిమాండ్

**గోరంట్ల, సెప్టెంబర్ 21 మనం న్యూస్** వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోతూ రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న నేపథ్యంలో గోరంట్ల మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కిష్టప్ప, వెంకటేశు, మల్లికార్జున తదితరులు తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ఉదయ్‌కుమార్‌కు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.



ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ.. మండలంలో సకాలంలో వర్షాలు కురవకపోవడంతో పంటలు దెబ్బతిని రైతులు పెట్టుబడులు కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైతుల పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని గోరంట్ల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని కోరారు. ప్రస్తుత కరువు పరిస్థితిని జాతీయ విపత్తుగా ప్రకటించాలని, రైతులకు పెట్టుబడి రాయితీతో పాటు పంట నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని, దెబ్బతిన్న పంటలకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని కోరారు.
అలాగే 50 ఏళ్లు నిండిన ప్రతి రైతుకు నెలకు రూ.10 వేల చొప్పున రైతు పింఛన్ అందించాలని, రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితులు రాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టి అండగా నిలవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## సత్య సాయి ఏపీడబ్ల్యూజేఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా గుమ్మల ధర్మారెడ్డి ఎన్నిక



**ఆమడగూరు సెప్టెంబర్ 21 మనం న్యూస్**, సత్య సాయి జిల్లా ఏపీడబ్ల్యూజేఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా గుమ్మల ధర్మారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం పుట్టపర్తి లోని సాయి ఆరామం లో నిర్వహించిన ఏపీ డబ్ల్యు జేఫ్ జిల్లా కమిటీ ఎన్నికలు ప్రత్యక్ష పద్ధతిలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో ఏపీడబ్ల్యూజేఫ్ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యునిగా గుమ్మల ధర్మారెడ్డిని ఏకగ్రీవం ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మారెడ్డి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని, పాత్రికేయుల న్యాయమైన సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వంపై రాజీలేని పోరాటాలు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో పాత్రికేయులు హక్కుల కోసం గట్టిగా కృషి చేస్తానన్నారు. జిల్లా కమిటీ సభ్యులుగా అవకాశం కల్పించిన ఏపీడబ్ల్యూజేయఫ్ రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీకి , పాత్రికేయ సోదరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా గురజాడ అప్పారావు జయంతి



కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్ గురజాడ అప్పారావు చెప్పినట్లు సొంత లాభం కొంతమానుకుని పొరుగు వారికి తోడ్పడాలని అప్పుడే భారతదేశం అభివృద్ధి చెందుతున్నారు. కొత్త టెక్నాలజీతో కుల, మత రహితమైన మార్గంలో జాతి సమైక్యతకు పాటుపడాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు రాజన్న తెలిపారు. దొడగట్ట పాఠశాలలో గురజాడ అప్పారావు గారి 164వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన గేయాలను పాడారు. తెలుగు భాషకు, బాలికలకు మహిళా లోకానికి చేసిన అపారమైన త్యాగాన్ని, ఘనకీర్తిని కొనియాడారు.

## స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడాలి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు, సెప్టెంబర్ 21 మనం న్యూస్** సమయం లేదు మిత్రమా అంటూ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం నాయకులను కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించిన మొదటి మాటతో వేలాదిమంది కార్యకర్తలు నాయకుల లో ఉత్సాహాన్ని నింపారు. సోమవారం నియోజకవర్గ స్థాయి సమావేశం పీఎంఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బాహుబలిల సైనికుల సిద్ధంగా ఉన్నారా అంటూ ఉత్సాహంతో కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ప్రతి వార్డు, ప్రతి గ్రామ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల గెలవాలని ఇది గెలిపించి తీరుతానని ఆయన పేర్కొన్నారు. ఎందుకు నిదర్శనం గుంతకల్ నియోజకవర్గం లో జరుగుతున్న అభివృద్ధి పనులే అందుకు సాక్ష్యం అని ఆయన పేర్కొన్నారు. గుంతకల్ నియోజకవర్గం లోని గుత్తి పామిడి పట్టణాల్లో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. ఇందులో భాగంగా ఉన్న గుత్తి పట్టణంలో 250 కోట్లతో పైపులు నిర్మాణ పనులు చేపట్టామని వెల్లడించారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ టికెట్ తోనే గెలవాలని రెబెల్స్ నో తాము తిరస్కరిస్తామన్నారు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులే రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దంకా మోగిస్తుందని ఆయన పేర్కొన్నారు. మీ అన్న ఎమ్మెల్యే అయిన నేను మీకు అండగా ఉంటాను ఉత్సాహంగా ముందుకు ముందుకు పోండి సమరానికి సిద్ధం కంటి అంటూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు, అబ్బర్వార్ ప్రతాపరెడ్డి, కార్మిక శాఖ బోర్డు చైర్మన్ వెంకట శివ యాదవ్, గుత్తి పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, గుంతకల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మురుగు కాలువ లేక.. రోడ్డుకు భారీ కోత!

-వర్షపు నీటితో ఛిద్రమైన వీధి.. ఇళ్లలోకి వరద నీరు



**గోరంట్ల, సెప్టెంబర్ 21 మనం న్యూస్:** చిన్నపాటి వర్షానికే రహదారులు చెరువులను తలపిస్తుండగా.. భారీ వర్షం కురిస్తే పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. మురుగు కాలువ సదుపాయం లేకపోవడంతో గోరంట్ల పట్టణంలోని నాలుగో వార్డు ఎన్ఆర్ కాలనీలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి రహదారి పూర్తిగా దెబ్బతిని, స్థానికులు రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భారత్ పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న ఎన్ఆర్ కాలనీలో వర్షపు నీరు వెళ్లేందుకు సరైన మురుగు కాలువ లేకపోవడంతో రహదారిపైనే వరద నీరు ప్రవహించింది. దీంతో నీటి ఉధృతికి వీధి రహదారిలో భారీగా కోత ఏర్పడి ఛిద్రమైంది. ప్రస్తుతం కనీసం నడిచి వెళ్లేందుకు కూడా వీలు లేని పరిస్థితి నెలకొంది.మరోవైపు కొన్ని ఇళ్ల ముందు వర్షపు నీరు నిలవకుండా స్థానికులు పెద్ద ఎత్తున అడ్డుకట్టలు ఏర్పాటు చేయడంతో నీరు వెళ్లేందుకు మార్గం లేక వీధుల్లోకి మళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. వరద నీరు దిగువ ప్రాంతంలోని కొన్ని ఇళ్లలోకి ప్రవేశించడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై మీడియా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శి గురుస్వామిని వివరణ కోరగా.. ఇప్పటికే అక్కడికి వెళ్లి వరద నీటితో ఇబ్బందులు ఎదుర్కొన్న ఇళ్లను పరిశీలించినట్లు తెలిపారు. సమస్యపై వెంటనే చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.మురుగు కాలువ నిర్మాణం చేపట్టి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు

**నల్లచెరువు, సెప్టెంబరు 21 మనం న్యూస్**



గ్రామ రెవెన్యూ సహాయకుల (వీఆర్ఏ) సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సహాయ నిరాకరణ ఉద్యమం ఆరో రోజుకు చేరింది. ఏపీ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లచెరువు మండల వీఆర్ఏలు సోమవారం సహాయ నిరాకరణలో పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మండల కమిటీ ప్రతినిధులు స్పష్టం చేశారు.
వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, నామినీగా పనిచేస్తున్న వారికి ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే వీఆర్ఏల ప్రమోషన్ కోటాను 30 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో వీఆర్ఏలు వెంకటదాస్, శంకరప్పతి, వెంకటరమణ, అంజలిబాయి, రవి, అద్దెప్ప, నరసింహులు, మారుతి, నాగప్ప, అల్లాభక్ష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను కరువు విపత్తు జిల్లాగా ప్రకటించాలి


- నైరుతి రెడ్డి



**గుంతకల్లు, సెప్టెంబర్ 21 మనం న్యూస్**
జిల్లాలో వర్షాభావంతో పంటలన్నీ ఎండిపోయి రైతన్నలు తల్లడిల్లి పోతున్నారని. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి డిమాండ్ చేశారు. వైసిపి,సిపిఐ ,సిపిఎం, పార్టీల ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్షలు సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రారంభమయ్యాయి. ఈ దీక్షలకు మద్దతు తెలుపుతూ నైరుతి రెడ్డి ప్రసంగించారు. జిల్లాలో నెలకొన్న అనావృష్టితో పంటలు ఎండిపోయి రైతుల పరిస్థితి దినంగా ఉందని వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అన్నారు. రైతులకు నష్టపరిహారం చెల్లించేంతవరకు పోరాటం ఆగదన్నారు.

## దుర్గంలో నూతన వీధి దీపాల ఏర్పాటు

**అభివృద్ధి పనులతో కొత్త రూపు సంతరించుకుంటున్న దుర్గం మున్సిపాలిటీ**
**ఎమ్మెల్యే అమిలినేని పనితీరుపై ప్రజలు సంతోషం వ్యక్తం**




**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్** నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగంగా పరుగులు పెడుతున్నాయి అందులో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులపై నూతన వీధి దీపాల ఏర్పాటుతో పాటు రోడ్డు డివైడర్లను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. నూతన లైటింగ్ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు అందడంతో పాటు రాకపోకలకు మరింత సౌకర్యంగా ఉంటుందని స్థానికులు పేర్కొంటున్నారు. రోడ్డు డివైడర్లు, వీధి దీపాలతో పట్టణం మరింత అందంగా కనిపిస్తోందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతుండటంపై కళ్యాణదుర్గం ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

### జి. రవి మృతికి కెనరా బ్యాంకు సిబ్బంది ఘన నివాళి

**అకాల మరణం బ్యాంకు కుటుంబానికి తీరని లోటు**

**శింగనమల సెప్టెంబర్ 21 మనం న్యూస్**శింగనమల మండల పరిధిలోని కెనరా బ్యాంకులో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న జి. రవి అకాల మరణం చెందడంతో బ్యాంకు మేనేజర్, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.జి. రవి అకాల మరణం బ్యాంకు కుటుంబానికి తీరని లోటని మేనేజర్ పేర్కొన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ బ్యాంకు మేనేజర్ మరియు సిబ్బంది కొద్దిసేపు మౌనం పాటించి జి. రవి చిత్రపటానికి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్, సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ అభివృద్ధి పనులపై చర్చ.

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 21.** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రములో వేల కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు పూర్తి అయ్యాయి.ముఖ్యమంత్రి చొరవతో రాష్ట్రం అన్ని రంగాల లోను అభివృద్ధిలో ముందంజలో ఉంది. రాష్ట్రము లోని అన్ని మున్సిపాలిటీలకు సుమారు రూ.7,469.46 కోట్లు మంజూరు కావడం జరిగింది. ఇందులో భాగంగా హిందూపురం మున్సిపాలిటీకి కూడా రూ.30 కోట్లు మంజూరు కావడం జరిగింది.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబు నాయుడు మంగళవారం కుప్పం నియోజకవర్గంలో ఈ నిధులకు సంబందించిన పనులను వర్చ్యువల్ గా ప్రారంభిస్తారు. స్థానిక శాసన సభ్యులు



పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం హిందూపురం నియోజకవర్గంలో కూడా మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక మునిసిపల్ కార్యాలయం వెనుక ఐ ఎం ఏ హాల్.
ఏర్పాటు చేయడమైనదని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

## కుటాగుల్ల కేశమ్మ పార్థివ దేహాన్ని పరామార్శించిన ఎమ్మెల్యే



**కదిరి, సెప్టెంబర్21మనంన్యూస్::–** పట్టణం కుటాగుల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుటాగుల గంగరాజు కేశమ్మ పరమపదించిన వార్త తెలిసి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి పుష్పాంజలి ఘటిస్తూ సోమవారం ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గంగరాజుతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే , కేశమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం, మనోబలాన్ని కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్.

## గుత్తి మున్సిపల్ నూతన కమిషనర్‌కు టీడీపీ నాయకుల సన్మానం.

**పట్టణ అభివృద్ధికి కృషి చేయాలి.. ప్రజా సమస్యలను పరిష్కరించాలి.**



గుత్తి, సెప్టెంబర్ 21: గుత్తి ( మనం న్యూస్ )గుత్తి మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎన్. సురేంద్రను తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌కు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు.
అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ గుత్తి పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కమిషనర్‌ను కోరారు. పట్టణంలో నెలకొన్న వివిధ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గుత్తి పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోతుల అరవింద్ యాదవ్, బండకే రవి, దేవేంద్ర (నాను), సునీల్, భరత్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాభావంతో నష్టపోయిన రైతుల వివరాలు త్వరగా సిద్ధం చేయాలి

**శింగనమల సెప్టెంబర్ 21 న్యూస్:** సింగనమల మండలంలో తగిన వర్షపాతం లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వర్షాభావం కారణంగా పంటలు నష్టపోయిన రైతులను గుర్తించి వారి వివరాలతో కూడిన జాబితాను త్వరితగతిన సిద్ధం చేయాలని కోరుతూ సింగనమల తహసీల్దార్ కి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు.మండలంలోని వివిధ గ్రామాల్లో వర్షాభావ పరిస్థితులను పరిశీలించి, పంట నష్టపోయిన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరించి, పంట నష్టపరిహారానికి అర్హులైన రైతుల జాబితాను వీలైనంత త్వరగా సిద్ధం చేయాలని వినతిపత్రంలో కోరారు. అలాగే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదించి, అర్హులైన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



## పశుసంపదను కాపాడుకోవడానికి చర్యలు చేపట్టండి..ఎమ్మెల్యే అమిలినేని

**ప్రతి రైతుకు పంట భీమా, ఇన్ పుట్ సబ్సిడీ అందేలా చూడాలి**
**ఎల్ నినో పరిస్థితుల నుంచి రైతులను కాపాడుకోవాలి**
**పశువులకు దాణా ఇవ్వడానికి వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించారు..**
**పార్టీలకు అతీతంగా రైతులకు న్యాయం జరిగేలా వ్యవసాయ అనుబంధ శాఖలు పనిచేయాలి..**
**10 నుంచి 12 నీళ్ల ట్యాంకర్లు సిద్ధం చేస్తున్నాం**



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** ఎల్ నినో ప్రభావం కారణంగా నీటి వసతులు కూడా సరిగా లేని మన కళ్యాణదుర్గం ప్రాంతంలో పశుసంపదను కాపాడుకోవడానికి అవసరమైన గడ్డి, దాణాను తెప్పించేలా ప్రణాళికలు తయారు చేయాలని, ఎల్ నినో ప్రభావంతో ప్రతి రైతు ఇబ్బందులు పడుతున్నారని ఇక్కడ పార్టీలకు అతీతంగా అందరికి పంటల భీమా, ఇన్ పుట్ సబ్సిడీ అందేలా చూడాలని, రేపటి నుంచి గ్రామాలకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు వెళ్లి ప్రణాళికలు తయారు చేయాలని సూచించారు..పశు సంపదను కాపాడుకోవడానికి గడ్డి, దాణా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లామని అందుకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు



తప్పకుండా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది..నేడు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో ప్రజావేదిక నందు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సమీక్షా సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ మన కళ్యాణదుర్గం ప్రాంతం 95శాతం మంది ప్రజలు వ్యవసాయంపైన ఆధారపడి జీవిస్తున్నారని, మనకు సాదారణంగానే కొంత వర్షపాతం తక్కువగానే పడుతుందని ఎల్ నినో ప్రభావంతో అది కూడా లేకుండా పోయిందని కావున రైతులను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు పనిచేయాలని, మనకు దాదాపు 8 లక్షల పశుసంపద ఉందని, అందుకు తగ్గట్టుగా దాణా, గడ్డి కొంచెం సబ్సిడీ అందేలా అటు ప్రభుత్వం నుంచి లేదా ఎవరైనా దాతల సహకారంతో అందించగలిగితే కొంత వరకు కాపాడుకునే అవకాశం ఉంటుందన్నారు..కళ్యాణదుర్గం ప్రాంతంలో నీటి అవసరాల కోసం ఎమ్మెల్యే గ్రాంటు రూపంలో ప్రభుత్వం కోటి రూపాయలు కేటాయించిందని, వాటిని కూడా మంత్రి తో అనుమతి తీసుకుని పశు సంపదను కాపాడేందుకే కేటాయిస్తానని తెలిపారు..కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో తాగునీటి కోసం 10 నుంచి 12 ట్రాక్టర్ ట్యాంకర్లు తయారు చేయిస్తున్నానని వారం పది రోజుల్లో అందుబాటులోకి వస్తాయన్నారు.

## యజమాని సమక్షంలోనే కల్తీ అనుమానాలు.. వాహనం మొరాయింపు.

**గుత్తి, సెప్టెంబర్ 21( మనం న్యూస్ )**
గుత్తి పట్టణంలోని గాంధీ చౌక్ సమీపంలో ఉన్న శ్రీ పరమేశ్వరయ్య పెట్రోల్ బంకులో పెట్రోల్‌లో నీళ్లు కలిసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బంకులో పెట్రోల్ వేయించుకున్న మస్తాన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనం స్టార్ట్ కాకపోవడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. పెట్రోల్ నాణ్యతపై అనుమానాలు వ్యక్తం చేస్తూ వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.మస్తాన్ తన ద్విచక్ర వాహనంలో పెట్రోల్ వేయించుకున్న అనంతరం వాహనం మొరాయించడంతో మెకానిక్ వద్దకు తీసుకెళ్లారు. అక్కడ ట్యాంకులోని పెట్రోల్‌ను బయటకు తీసి పరిశీలించగా, అందులో నీళ్లు కలిసినట్లు గుర్తించినట్లు సమాచారం. దీంతో వెంటనే బంకు యాజమాన్యాన్ని ప్రశ్నించగా, తమ బంకులో ఎలాంటి సమస్య లేదని చెప్పినట్లు బాధితుడు పేర్కొన్నాడు.మక్షంలోనే పెట్రోల్ పరీక్షించగా కల్తీ అయినట్లు తెలుస్తోందిఈ ఘటనపై అనుమానాలు వ్యక్తం కావడంతో బంకు యజమాని సమక్షంలోనే పెట్రోల్‌ను బాటిల్‌లోకి తీసి పరిశీలించగా, పెట్రోల్‌లో నీళ్లు కలిసినట్లు కనిపించిందని స్థానికులు తెలిపారు. డెన్సిటీ పేపర్‌తో పరీక్షించగా కూడా పెట్రోల్‌లో నీటి ఆనవాళ్లు ఉన్నట్లు గుర్తించామని పేర్కొన్నారు. అయితే పెట్రోల్ నాణ్యతపై తుది నిర్ధారణకు సంబంధిత అధికారులు శాస్త్రీయ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది.బంకులోని పవర్ పెట్రోల్ పంపు వద్ద డెన్సిటీ రీడింగ్ డిస్‌ప్లే కనిపించకపోవడంపై ప్రశ్నించగా, ఆ పంపును రెండు నెలలుగా వినియోగించడం లేదని యజమాని చెప్పినట్లు స్థానికులు తెలిపారు. అయితే బంకులో పనిచేసే సిబ్బందిని అడగగా, రెండు రోజులుగా మాత్రమే ఆ పంపును వినియోగించడం లేదని చెప్పినట్లు పేర్కొన్నారు.యజమాని చెబుతున్న సమయానికి, సిబ్బంది చెబుతున్న సమయానికి మధ్య వ్యత్యాసం ఉండటంతో అనుమానాలు మరింత పెరిగాయి. ఆ పంపు ద్వారా తరచూ పెట్రోల్ విక్రయాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో




సంబంధిత అధికారులు బంకులోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి, వాస్తవాలను వెలికితీయాలని ప్రజలు కోరుతున్నారు.
హెచ్చరిక బోర్డు లేకుండానే విక్రయం చేస్తున్నట్లు, ఐ పవర్ పెట్రోల్ పంపును వినియోగించడం లేదని చెబుతున్నప్పటికీ, అక్కడ ఎలాంటి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయకపోవడంపై కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయాన్ని ప్రశ్నించిన అనంతరం బోర్డు ఏర్పాటు చేసినట్లు స్థానికులు తెలిపారు. బంకు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే మస్తాన్ ద్విచక్ర వాహనం చెడిపోయిందని వారు ఆరోపిస్తున్నారుఈ పెట్రోల్ బంకుపై గతంలోనూ ఫిర్యాదులు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి బంకులో తనిఖీలు నిర్వహించాలని, పెట్రోల్ నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించాలని కోరుతున్నారు.అదేవిధంగా సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించి, పంపుల వినియోగంపై వాస్తవాలను నిర్ధారించి, నిబంధనల ఉల్లంఘనలు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గుత్తి పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.
వినియోగదారుల వాహనాలకు నష్టం కలగకుండా, పెట్రోల్ నాణ్యతపై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

## భక్తిశ్రద్ధలతో అక్కదేవతలకు ప్రత్యేక పూజలు

**గోరంట్ల, సెప్టెంబర్ 21: మనం న్యూస్**భక్తుల కొంగు బంగారంగా, కోరిన కోర్కెలు తీర్చే తల్లిగా కొలువుదీరిన శ్రీ ఏడుగురు అక్కమ్మగారి ఆలయం భక్తులతో పులకించింది. అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తే కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో సోమవారం అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.గోరంట్ల మండలం వెంకటరమణపల్లి పంచాయతీ పరిధిలోని శెట్టిచిన్నయ్యపల్లి గ్రామ సమీపంలోని పెద్దరాళ్లగుట్ట వద్ద వెలసిన శ్రీ ఏడుగురు అక్కమ్మగారికి



చిలమత్తూరు మండలం పలగలపల్లి పంచాయతీ బండపల్లి గ్రామానికి చెందిన ఆదిలక్ష్మమ్మ కుటుంబ సభ్యులు అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారికి పూజలు, నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.ప్రత్యేక పూజల అనంతరం బండపల్లి గ్రామస్థులు, ఆదిలక్ష్మమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు.

## గురజాడ అప్పారావు తెలుగు ప్రజలు మరవలేని మహాకవి ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మయ్య



**గుంతకల్లు, సెప్టెంబర్ 21 మనం న్యూస్** మహాకవి గురజాడ అప్పారావు తెలుగు ప్రజలు మర్చిపోలేని మహాకవి అని ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ లక్ష్మయ్య కొనియాడారు. సోమవారం గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా. తెలుగు విభాగ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకం ఆంధ్ర రాష్ట్రమంతా ప్రదర్శింపబడిందని అన్నారు. అనంతరం వ్యాసరచన, వకృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రీ సర్వేలో నిర్లక్ష్యం.. వీఆర్వోపై సస్పెన్షన్ వేటు

**గోరంట్ల, సెప్టెంబర్ 21: మనం న్యూస్** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేసి, రైతులకు భూ రికార్డుల విషయంలో స్పష్టత కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. అయితే విధి నిర్వహణలో ఆశించిన స్థాయిలో ప్రగతి చూపకపోవడం, రీ సర్వే పనుల్లో నిర్లక్ష్యం వహించారన్న ఆరోపణల నేపథ్యంలో గౌనివారిపల్లి వీఆర్వో నాగప్పపై జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేసినట్లు అధికారులు తెలిపారు. గోరంట్ల మండలం గౌనివారిపల్లి పంచాయతీలో వీఆర్వోగా నాగప్ప గత రెండేళ్లుగా విధులు నిర్వహిస్తూ వస్తున్నారు. ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వేలో భాగంగా తన పరిధిలోని పనులను నిర్ణీత స్థాయిలో ముందుకు తీసుకెళ్లడంలో ఆయన నిర్లక్ష్యం వహించారన్న అంశంపై అధికారులు దృష్టి సారించినట్లు తెలిసింది. రీ సర్వే పనుల్లో ఆశించిన ప్రగతి కనిపించకపోవడం, సంబంధిత ప్రక్రియలో జాప్యం కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న అంశాలను అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ తీవ్రంగా స్పందించి వీఆర్వో నాగప్పను సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది.



భూ రీ సర్వేను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారనే సంకేతాలు ఈ చర్యతో స్పష్టమవుతున్నాయి. కాగా, గౌనివారిపల్లి వీఆర్వోగా లక్ష్మీనరమ్మను నియమించినట్లు అధికారులు తెలిపారు.

## గ్రామ దేవతల పూజారులకు నెలసరి వేతనాలు ఇవ్వాలి

**-మంత్రి సవితమ్మకు తెలుగు పూజారుల సంక్షేమ సంఘం వినతి**

గోరంట్ల, సెప్టెంబర్ 21 మనం న్యూస్ గ్రామ దేవతల ఆలయాల్లో నిత్యం పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. ధూప, దీప, నైవేద్య సేవలను కొనసాగిస్తున్న పూజారులకు ఆర్థిక భరోసా కల్పించాలని తెలుగు పూజారుల సంక్షేమ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు అనంతపురం ఉమ్మడి జిల్లా తెలుగు పూజారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆలయాల్లో ఎన్నో ఏళ్లుగా పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తెలుగు పూజారులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇతర వర్గాలకు నెలసరి వేతనాలు అందిస్తున్న విధంగానే తెలుగు పూజారులకు కూడా నెలసరి వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లోని అనేక ఆలయాల్లో సరైన ఆదాయం లేకపోయినా పూజారులు ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని, వారి సేవలను ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పూజారులకు నెలసరి వేతనాలు వచ్చేలా కృషి చేయాలని మంత్రి సవితమ్మను కోరారు. వినతిపత్రాన్ని స్వీకరించిన మంత్రి సవితమ్మ సానుకూలంగా స్పందించినట్లు పూజారుల సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు పూజారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోరంట్ల శివరాం, చౌండారు వాండ్లపల్లి చిన్న వెంకటప్ప, ధౌనేపల్లి గంగాధరప్ప, మరువపల్లి అంజనప్పతో పాటు వివిధ మండలాలకు చెందిన పూజారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆరో రోజు సమ్మెలో కళ్లకు గంతలతో వీఆర్ఏల నిరసన

**-తహసీల్దార్‌కు వినతిపత్రం**

**గోరంట్ల, సెప్టెంబర్ 21, మనం న్యూస్** : తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన సహాయ నిరాకరణ సమ్మె ఆరో రోజుకు చేరుకుంది. రాష్ట్ర వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సెప్టెంబర్ 16 నుంచి గోరంట్ల మండల వీఆర్ఏలు సమ్మెలో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా సోమవారం కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని, అర్హులైన వారందరికీ జీఓ నంబర్ 480 ప్రకారం పదోన్నతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. నామినీలుగా పనిచేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా క్రమబద్ధీకరించాలని కోరారు. ప్రస్తుతం ఉన్న 30 శాతం పదోన్నతి కోటాను 70 శాతానికి పెంచాలని, మృతి చెందిన వీఆర్ఏల కుటుంబాల్లో అర్హత, వయసుతో సంబంధం లేకుండా కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులకు పెంచిన రెండు డీఏలను వీఆర్ఏలకు కూడా వర్తింపజేయాలని కోరారు.

# 3.68 లక్షల మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు

**-జిల్లాలో 5,366 విద్యాసంస్థల్లో విస్తృత ఏర్పాట్లు**




**పుట్టపర్తి, సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా భారీ కార్యక్రమానికి అధికారులు సిద్ధమయ్యారు. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జిల్లాలోని 5,366 విద్యాసంస్థల్లో సుమారు 3.68 లక్షల మంది పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందించడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ వెల్లడించారు. నులిపురుగుల కారణంగా పిల్లల్లో రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం, అతిసారం వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. ఇవి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ముందస్తు నివారణ చర్యలు కీలకమని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత లోపించడం, కలుషిత ఆహారం, నీరు తీసుకోవడం, భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోకపోవడం వంటి కారణాలతో నులిపురుగులు వ్యాపించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అందువల్ల పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. 1 నుంచి 2 సంవత్సరాల వయస్సు పిల్లలకు 200 మి.గ్రా. అల్బెండజోల్ మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వారికి 400 మి.గ్రా. అల్బెండజోల్ మాత్ర అందించనున్నారు. వైద్య సిబ్బంది పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి వారి పర్యవేక్షణలోనే మాత్రలు వేసేలా ఏర్పాట్లు చేశారు. సెప్టెంబర్ 25న ప్రధాన కార్యక్రమం నిర్వహించనుండగా, ఆ రోజు హాజరు కాని పిల్లల కోసం అక్టోబర్ 5న ప్రత్యేకంగా మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నారు. పిల్లల ఆరోగ్య భద్రతకు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్వో కొండయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్. ఫైరోజా బేగం, ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సునీల్ కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఉన్నంతవరకు గురజాడ సాహిత్యం చిరస్మరణీయం

**-దేశభక్తి, సామాజిక చైతన్యానికి గురజాడ సాహిత్యం దిక్సూచి**
**-'కన్యాశుల్కం', 'దేశమును ప్రేమించుమన్నా' రచనలు నేటికీ స్ఫూర్తిదాయకం**
**-గురజాడ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జాయింట్ కలెక్టర్**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 21, మనం న్యూస్ :** మహాకవి గురజాడ అప్పారావు తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని, తెలుగు జాతి ఉన్నంతకాలం ఆయన సాహిత్యం ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. పుట్టపర్తి రెవెన్యూ భవన్‌లో సోమవారం మహాకవి గురజాడ అప్పారావు 164వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాడ అప్పారావు చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జాయింట్ కలెక్టర్ మౌర్య భారద్వాజ్, డీఆర్వో కొండయ్య తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలు, దురాచారాలు, అసమానతలపై తన రచనల ద్వారా గురజాడ అప్పారావు ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని తెలిపారు. ఆయన రచనలు కేవలం సాహిత్యానికి మాత్రమే పరిమితం కాకుండా సమాజ సంస్కరణకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. 'దేశమంటే మట్టి కాదోయ్... దేశమంటే మనుషులోయ్' అనే భావన ద్వారా దేశభక్తికి గురజాడ ఇచ్చిన నిర్వచనం ఎంతో గొప్పదని కలెక్టర్ అన్నారు. దేశం అంటే కేవలం భూభాగం కాదని, దేశ ప్రజలే దేశానికి అసలైన బలమనే సందేశాన్ని ఆయన తన రచనల ద్వారా సమాజానికి అందించారని వివరించారు.
'కన్యాశుల్కం' నాటకం ద్వారా అప్పటి సమాజంలో ఉన్న సాంఘిక దురాచారాలు, బాల్యవివాహాలు, కన్యాశుల్కం వంటి సమస్యలను గురజాడ ప్రజల ముందుకు తీసుకువచ్చారని కలెక్టర్ తెలిపారు. సమాజంలోని లోపాలను ఎత్తిచూపడమే కాకుండా వాటి మార్పు కోసం ఆలోచింపజేసే విధంగా ఆయన రచనలు సాగాయని పేర్కొన్నారు.
'దేశమును ప్రేమించుమన్నా' గేయం ప్రతి తరంలోనూ దేశభక్తిని పెంపొందించే గొప్ప రచనగా నిలిచిందన్నారు. అలాగే 'దిద్దుబాటు' కథానిక ఆధునిక తెలుగు కథా సాహిత్యానికి ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందని చెప్పారు. గిడుగు రామమూర్తితో కలిసి గురజాడ సాగించిన వాడుక భాషా ఉద్యమం తెలుగు భాషను ప్రజలకు మరింత చేరువ చేసిందని కలెక్టర్ వివరించారు.

## వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం...

**-పదవీ విరమణ ఎంపీటీసీలకు ఘన సన్మానం..**




**కుందుర్పి సెప్టెంబర్ 21 మనం న్యూస్ :** రానున్న స్థానిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతు అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా చేసుకొని పనిచేద్దామని సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, వైసిపి నేత, మాదినేని, ఉమా మహేశ్వర నాయుడు , కళ్యాణ దుర్గం, వైసిపి సమన్వయకర్త, మాజీ ఎంపీ, తలారి, రంగయ్య,వైసిపి నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక పాదర్ కళ్యాణ మంటపంలో మండల ఎంపీపీ కమలమ్మ అధ్యక్షతన పదవీ విరమణ చేస్తున్న ఎంపీటీసీలకు ఆత్మీయ సన్మాన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ,తలారి, రంగయ్య, కళ్యాణదుర్గం నియోజకవర్గం, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,మాదినేని, ఉమామహేశ్వర నాయుడు లు ముఖ్య అతిథులుగా విచ్చేసారు.
ఈ సందర్భంగా ఉమామహేశ్వర నాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, ఖురాన్, బైబిల్‌లతో సమానంగా భావించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన నాయకుడని అన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికీ చేర్చి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చిన నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత కీలకమైనవని, ఆ పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి ప్రతి జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాన్ని గెలుచుకునే దిశగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చెప్పిన అబద్ధపు హామీల గురించి , ఎమ్మెల్యే అమిలినేని ,సురేంద్రబాబు చేస్తున్న బ్రాందీ వ్యాపారం, ఇసుక కొండలు మాయం చేయడం లాంటి అవినీతి గురించి ప్రజలకు వివరించాలని తెలియజేశారు. అనంతరం పదవీ విరమణ చేసిన ఎంపీటీసీలను నాయకులు ఘనంగా సన్మానించి ప్రజల సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంలో ఎంపీటీసీలు కీలక పాత్ర పోషించారు. ఈ పదవీకాలంలో ప్రజాసేవను ధ్యేయంగా తీసుకుని పనిచేసిన ప్రతి ఎంపీటీసీకి అభినందనలు తెలిపారు. ఈ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎంపీపీ కమలమ్మ కి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.